# సాక్షి 24|7

ప్రకాశం

శనివారం 6-1-2018



**జీవుడు-దేవుడు ఒక్కటే**

• ప్రవచన సాహిత్య సభలో డాక్టర్ గరికిపాటి

10లో

**కేంద్ర మంత్రులతో ఎంపీ వైవీ భేటీ**

• జిల్లా సమస్యల పరిష్కారంపై వినతి

11లో




కనిగిరి మండలం శంఖవరం చైర్మన్, కమిషనర్‌తో మహిళల వాగ్వాదం

- సమస్యలు తీర్చని సభలెందుకు?
- జన్మభూమి-మా ఊరుకి నిరసనల సెగ
- పాత అర్జీలు పరిష్కరించనపుడు కొత్త సభలెందుకంటూ నిలదీత
- అడుగడుగునా ప్రజల ఆందోళనలు
- పలుచోట్ల ధర్నాలు, బహిష్కరణలు
- అధికార పార్టీ నేతలే గొడవకు దిగుతున్న వైనం
- ప్రకాశం పంతులు స్వగ్రామంలో షామియానాలు ధ్వంసం
- తలలు పట్టుకొంటున్న అధికారులు
- పోలీసుల భద్రత నడుమ కార్యక్రమాల నిర్వహణ

# సభకు నమస్కారం..

సాక్షి ప్రతినిధి, ఒంగోలు:

జిల్లాలో ఈనెల 2వ తేదీ నుంచి ప్రారంభమైన ఐదో విడత 'జన్మభూమి-మా ఊరు' కు అడుగడుగునా నిరసనల సెగ తప్పడంలేదు. గతంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజలిచ్చిన వినతులను పరిష్కరించనపుడు మళ్లీ సభలెందుకంటూ సామాన్యులతోపాటు అధికారపక్షం సైతం గొంతు కలుపు తుండటంతో నిరసనల హోరు పెరిగింది. పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కాగృహాల తో పాటు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం జనం అధికారులను నిలదీస్తున్నారు. ఆందోళనలకు సైతం దిగుతున్నారు. జిల్లాలోని సంతనూతలపాడు, దర్శి, గిద్దలూరు, యర్రగొండపాలెం, కందుకూరు, మార్కాపురం, అద్దంకి, కనిగిరి తదితర నియోజకవర్గాల పరిధిలో ఈ నిరసలు మిన్నంటాయి.

– శుక్రవారం నాగులుప్పలపాడు మండలం టంగుటూరు ప్రకాశం పంతులు స్వగ్రామం వినోదరాయునిపాలెంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో గ్రామస్తులు జన్మభూమిని అడ్డుకున్నారు. గ్రామంలో జెన్ కో భూములకు సంబంధించి సమస్య చాలాకాలంగా పరిష్కారం కాలేదని అధికార పార్టీకి చెందిన ఓ వర్గంవారు జన్మభూమి కార్యక్రమానికి అడ్డు తగిలారు. సభ కోసం ఏర్పాటు చేసిన షామియానాలను ధ్వంసం చేశారు. కుర్చీలను విసిరేశారు. సమస్యలను పరిష్కరించనపుడు సభలెందుకంటూ నిలదీశారు. చివరకు పోలీసుల

- మిగతా 2లో ▶



కంభం మండలం జంగంగుంట్లలో ఎంపీడీవోతో రైతుల వాగ్వాదం

# బరితెగింపు!

- రూ.10 కోట్ల విలువైన 4.5 ఎకరాల భూమి గోవిందా!
- అడ్డదారిలో ఆన్‌లైన్‌లోకి డొంక పోరంబోకు
- ఎస్ఎన్‌పాడు మండలం భూమి చీమకుర్తిలో ఆన్‌లైన్‌లోకి..
- చీమకుర్తికి చెందిన రెవెన్యూ అధికారిపై అనుమానాలు
- జన్మభూమి సభలో అధికారులకు ఫిర్యాదు

సంతనూతలపాడు(చీమకుర్తిరూరల్): డొంకపోరంబోకు భూమి సంతనూతలపాడు మండలానికి చెందింది. ఆన్‌లైన్‌లోకి ఎక్కించింది మాత్రం చీమకుర్తి మండలం నుంచి అని అనుమానాలు. దాని వెనుక చీమకుర్తికి చెందిన ఓ రెవెన్యూ అధికారి కీలక పాత్ర పోషించారని ఫిర్యాదుదారుల ఆరోపణలు. సంతనూతలపాడు మండలం పి.గుడిపాడు గ్రామంలో శుక్రవారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో తహాశీల్దార్ పి.నీలకంఠేశ్వరరావు సమక్షంలో స్థానిక బాధితుడు

- మిగతా 2లో ▶



ఎంపీపీ మాదాల అనితకు వినతిపత్రం అందిస్తున్న సంకె సుబ్బారావు

- మత్స్యకారులకు ఆసరా కరువు
- రిలీఫ్ కం సేవింగ్ స్కీమ్‌కు సర్కారు మంగళం
- జిల్లాలో రూ.600 చొప్పున చెల్లించిన 1500 మంది
- మూడేళ్లుగా రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ ఖాతాలోనే వారి నగదు
- తమ వాటాధనం చెల్లించని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- ఎట్టకేలకు మత్స్యకారుల నగదు వెనక్కు..



# రిలీఫ్‌కు తిలోదకం

ఒంగోలు టౌన్:

సముద్రంలో వేట నిషేధిత కాలంలో, ఇతర విపత్కర సమయాల్లో మత్స్యకారులకు ఆసరాగా ఉంటూ వచ్చిన రిలీఫ్ కం సేవింగ్ స్కీమ్స్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేసారి తిలోదకాలిచ్చేశాయి. మత్స్యకారుడు ఎంత మొత్తంలో నగదు చెల్లిస్తాడో అంతే మొత్తంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం తమ వాటా నగదు కలిపి మత్స్యకారులకు అందించాలన్న ఉద్దేశంతో రిలీఫ్ కం సేవింగ్స్ స్కీమ్‌ను ఎన్నో ఏళ్లుగా అమలు చేస్తున్నారు. జిల్లాలోని తీర ప్రాంతాలకు చెందిన 1500 మంది మత్స్యకారులు మూడేళ్ల క్రితం ఈ స్కీమ్ కింద తమ వాటా నగదుగా రూ.600 చొప్పున చెల్లించారు. కేంద్ర ప్రభుత్వం తన వాటా నగదు విడుదల చేయకపోవడంతో, రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే బాట పట్టింది. రెండు ప్రభుత్వాలు వాటా నగదును నిలిపివేయడంతో మత్స్యకారుడు చెల్లించిన వాటా నగదు రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ ఖాతాలో అలాగే ఉండిపోయింది.

దీంతో తాము కట్టిన నగదును తిరిగి ఇవ్వాలంటూ మత్స్యకారులు మత్స్యశాఖ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అప్పటి మత్స్యశాఖ

- మిగతా 2లో ▶

# ఈ సారైనా నాకు ఓటేయండి!

– జన్మభూమి సభలో ఎమ్మెల్యే స్వామి వేడుకోలు



ఎమ్మెల్యే స్వామిని ప్రశ్నిస్తున్న సుంకిరెడ్డిపాలెం సర్పంచ్ బ్రహ్మారెడ్డి

**సుంకిరెడ్డిపాలెం(పొన్నలూరు):** మీ గ్రామంలో అభివృద్ధి పనులు చేశాను. గత ఎన్నికల్లో మీరు నాకు ఓట్లు వేయలేదు కనీసం ఈ సారైన నాకు ఓట్లు వేయండని ఎమ్మెల్యే బాలవీరాంజనేయ స్వామి గ్రామస్తులకు విన్నవించారు. మండలంలోని సుంకిరెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం జరిగిన జన్మభూమి గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మీ గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, ఇప్పటికైన మీరు మారి ఈ సారైన నాకు ఓటు వేయాలన్నారు. ఎమ్మెల్యే పలుమార్లు గత ఎన్నికల్లో మీరు నాకు ఓట్లు వేయలేదని అనడంతో అవాక్కైన గ్రామస్తులు మీరు దగ్గరుడి చూసినట్లు పదే పదే నాకు ఓటు వేయలేదంటున్నారేమిటని ప్రశ్నించారు. స్థానిక సర్పంచ్ వరికూటి బ్రహ్మారెడ్డి ప్రభుత్వం నుంచి మంజూరైన అభివృద్ధి పనులను తనను చేయనివ్వకుండా పక్క గ్రామాలకు చెందిన అధికారపార్టీ నాయకులతో చేయించడం ఏమిటంటూ ఎమ్మెల్యేను ప్రశ్నించాడు. గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్ మట్టి తోలించి బిల్లులు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. కార్యక్రమంలో కందుకూరు డీఎస్పీ ప్రకాశరావు, ప్రత్యేక అధికారి ఉమాదేవి, ఎంపీపీ వీరకుమారి, ఎంపీడీఓ పద్మజ, తహసీల్దార్ మహ్మద్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# సభకు నమస్కారం..

▶ మొదటి పేజీ తరువాయి

జోక్యంతో సభను మొక్కుబడిగా ముగించాల్సి వచ్చింది.

◈ దర్శి నియోజకవర్గం తాళ్లూరు మండలం శివరాంపురంలో ఈనెల 3వ తేదీన జరిగిన జన్మభూమి సభలో డీ బోర్లు వేసుకొనేందుకు పంచాయతీ అనుమతులు ఇవ్వడంలేదని స్థానిక ఎంపీటీసీ ధ్వజమెత్తారు. సమస్యలు పరిష్కరించనపుడు సభలెందుకంటూ ఇదే మండలం మాధవరంలో 4న జరిగిన సభలో వైఎస్సార్‌సీపీ జెట్పీటీసీ వెంకటరెడ్డి, ఎంపీపీ మోసే, సర్పంచ్ సుబ్బారెడ్డిలు ప్రజలతో కలిసి ఆందోళనకు దిగారు.

◈ కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం మన్నేటికోటలో విద్యుత్ సర్వీసుల కోసం అధికారులు లంచాలు వసూలూ చేస్తున్నారంటూ ప్రజలు నిలదీశారు. డబ్బులిస్తేనే రైతులకు విద్యుత్ కనెక్షన్లు అందిస్తున్నారని రైతులు బుధవారం జరిగిన జన్మభూమి సభలో విద్యుత్ శాఖ ఏఈని నిలదీశారు.

◈ కనిగిరి నియోజకవర్గంలోని పులుగోడులో ఈ నెల 2న జరిగిన జన్మభూమిలో ఫించన్లు ఇవ్వడంలేదంటూ జనం ఎమ్మెల్యే బాబూరావును నిలదీశారు. వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి, కనిగిరి పట్టణం శంఖవరంలలో 3వ తేదీన జరిగిన సభల్లోనూ ప్రజలు సమస్యలపై అధికారులను నిలదీశారు. నీళ్లు ఇవ్వమని ఎన్నోసార్లు విన్నవించినా రూ.500 ఇచ్చిన వాళ్లకే మున్సిపల్ ట్యాంకర్ నీరు పెడుతున్నారు. డీప్‌బోర్ వేసి పైప్‌లైన్ ద్వార నీళ్లిస్తామని ఏడాది నుంచి చెప్తున్నారు.. ఎందుకు చేయలేదంటూ అధికార, ప్రతిపక్ష కార్యకర్తలు చైర్మన్ ఎస్‌కే చినమస్తాన్, కమిషనర్ కేవీ పద్మావతిలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఖాళీ బిందెలతో మహిళలు నిరసన వ్యక్తం చేశారు.

◈ కొండపి నియోజకవర్గం వాసేపల్లిపాడు, మిట్టపాలెం, పొన్నలూరులలో జరిగిన జన్మభూమి సభల్లోనూ ప్రజలు అధికారులను నిలదీశారు.

◈ యర్రగొండపాలెం నియోజకవర్గం పరిధిలోని పాత అన్నసముద్రం, చేపలమడుగు, పిడికెటివానిపల్లి, తోకపల్లి ప్రాంతాల్లో జరిగిన సభల్లో ప్రజలు సమస్యలు పరిష్కరించనపుడు సభలెందుకంటూ ఎమ్మెల్యే డేవిడ్‌రాజుతో పాటు అధికారుల ను నిలదీశారు.

◈ మార్కాపురం నియోజకవర్గంలో నాగెళ్లమడుగు, పెద్దారకట్ల, న్నారకట్ల గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభల్లో అధికారులను ప్రజలు నిలదీశారు.

◈ శుక్రవారం అద్దంకిలో జరిగిన జన్మభూమిలో తమకు పింఛన్ల అందడందంటూ ప్రజలు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను నిలదీశారు.

◈ గిద్దలూరు నియోజకవర్గం కంభం మండలం జంగంగుంట్ల, పొదలకుంటపల్లిల్లో జరిగిన సభల్లోనూ ప్రజలు సమస్యలపై అధికారులను నిలదీశారు.

◈ ఏటా గ్రామసభలు నిర్వహిస్తున్నారే తప్ప సమస్యలు పరిష్కరించడం లేదని, గ్రామసభ జరగనివ్వబోమని ఎంపీడీవోతో వాగ్వాదానికి దిగారు.


మన్నేటికోటలో విద్యుత్‌శాఖ ఏఈని నిలదీస్తున్న రైతులు


వినోదరాయునిపాలెంలో గ్రామస్తులు కూల్చేసిన టెంట్



తిమ్మపాలెంలో భూముల ఆక్రమణపై అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

# బరితెగింపు!

▶ మొదటి పేజీ తరువాయి

సంకె సుబ్బారావు ఎంపీపీ మాదాల అనితకు వినతిపత్రం అందించారు.

ఫిర్యాదుదారుడు అధికారులకు తెలిపిన వివరాల ప్రకారం... సంతనూతలపాడు మండలం పి.గుడిపాడు గ్రామంలోని సర్వే నబరు 12/బీ2లో 1.80 ఎకరాలు, 16/1ఏలో 2.72 ఎకరాలు వెరసి మొత్తం 4.52 ఎకరాల డొంకపోరంబోకు భూమి ఉంది. దానిలో 1990లో 11 మంది పేదలకు ఒక్కొక్కరికి 50 సెంట్లు చొప్పున టీపీలు (టెంపరరీ పట్టాలు) ఇచ్చారు. చీమకుర్తి–సంతనూతలపాడు మధ్య కర్నూల్ రోడ్డు ఫేసింగ్‌లో ఉన్న ఆ భూమి విలువ రూ.8 కోట్ల నుంచి రూ.10 కోట్లు ఉండొచ్చని రియల్టర్ల అంచనా. అంతటి విలువైన ఆ భూమికి గుంటూరుకు చెందిన ఎం.అంజమ్మ అనే మహిళకు 2006లో పట్టాలు ఇచ్చారని బాధితులు తరపున సంకె సుబ్బారావు తన ఫిర్యాదులో అధికారులకు తెలిపారు. డొంక పోరంబోకు రకానికి చెందిన ఆ భూమికి అడ్డదారిలో చీమకుర్తి రెవెన్యూ కార్యాలయం నుంచి ఒక అధికారి ఆన్‌లైన్‌లోకి రెండు నెలల లోపే ఎక్కించారని బాధితులు ఆరోపిస్తున్నారు. దాని వెనుక పెద్ద ఎత్తున ఆ అధికారికి డబ్బులు ముట్టాయనే ఆరోపణలు సంతనూతలపాడులో వినిపిస్తున్నాయి. ఒక మండలానికి చెందిన భూములను ఆన్‌లైన్‌లో ఎక్కించాలంటే రెవెన్యూ అధికారి, వీఆర్‌ఓ, ఆర్‌ఐ, సర్వేయర్ రిపోర్ట్‌లుతో పాటు పిన్ నంబరు ఉంటేగాని సాధ్యం కాదని రెవెన్యూ సిబ్బంది చెప్తున్నారు. అలాంటిది వీరంతా లేకుండా సంతనూతలపాడు మండలానికి చెందిన భూమిని చీమకుర్తి రెవెన్యూ కార్యాలయంలో ఎక్కించటం ఎంత బరితెగింపోనని సంతనూతలపాడు, చీమకుర్తి మండల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## తెలుసుకోవడం సులువే..

ఆన్‌లైన్‌లోకి భూమిని ఏ మండలం నుంచి ఏఏ కంప్యూటర్‌ల ద్వారా ఎక్కించారో కలెక్టర్ కార్యాలయం నుంచి తెలుసుకోవచ్చని సంతనూతలపాడు తహశీల్దార్ పి.నీలకంఠేశ్వరరావు తెలిపారు. ఆన్‌లైన్‌లో సేవల కోసం కంప్యూటర్‌లు మండలాలకు ఇచ్చే సమయంలో ఏఏ మండలాలకు ఏఏ కంప్యూటర్‌లు ఇచ్చారో ఐపీ అడ్రస్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. దానిని తెలుసుకోవడానికి బాధితులు సంకె సుబ్బారావు సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకోవడానికి అర్జీ పెట్టినట్లు బాధితుడు సుబ్బారావు తెలిపారు. సంతనూతలపాడు మండలానికి చెందిన పేదలకు ఇళ్ల స్థలాలకు ఇవ్వాలని 15 ఏళ్లుగా పోరాడుతుంటే చీమకుర్తి నుంచి సంతనూతలపాడుకు ఇన్‌చార్జిగా వచ్చిన ఒక అధికారి లక్షలు నొక్కేసి అడ్డదారిలో ఆన్‌లైన్‌లోకి ఎక్కించి పేదల ఉసురు పోసుకున్నాడని బాధితులు వాపోతున్నారు.

# రిలీఫ్‌కు తిలోదకం

▶ మొదటి పేజీ తరువాయి

అసిస్టెంట్ డైరెక్టర్లు పెద్దగా పట్టించుకోలేదు. ప్రస్తుత జాయింట్ డైరెక్టర్ బలరాం వెంటనే స్పందించి ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో మత్స్యకారుడి వాటా నగదు తిరిగి వెనక్కు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని తీర ప్రాంతాలకు చెందిన మత్స్యకారులు చెల్లించిన వాటా నగదును తిరిగి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయించే ప్రక్రియ కొనసాగుతోంది.

## చిన్న మొత్తమైనా పెద్ద ఆసరా..

జిల్లాలోని 10 మండలాల్లో 102 కిలోమీటర్ల మేర సముద్ర తీరం విస్తరించి ఉంది. 74 మత్స్యకార గ్రామాలకు చెందిన మత్స్యకారులు సముద్రంలో వేట సాగించడం ప్రధాన జీవనాధారమైంది. సాధారణ పడవలతోపాటు మెకనైజ్డ్, మోటరైజ్డ్ బోట్లతో మత్స్యకారులు సముద్రంలో వేట సాగిస్తున్నారు. ఏటా ఏప్రిల్ నుంచి ఒకటిన్నర నెలపాటు సముద్రంలో వేటను కేంద్ర ప్రభుత్వం నిలిపివేయడం ఆనవాయితీ. ఆ సమయంలో చేపలు గుడ్లు పెడుతుండటంతో మత్స్య సంపదను దృష్టిలో ఉంచుకొని వేటను నిషేధిస్తోంది. వేట నిషేధించిన కాలంలో మత్స్యకారులకు ఆసరాగా ఉండేందుకు వీలుగా రిలీఫ్ కం సేవింగ్స్ స్కీమ్‌కు కేంద్ర ప్రభుత్వం రూపకల్పన చేసింది. మత్స్యకారుడు తన వాటా నగదుగా రూ.600 చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం 600, రాష్ట్ర ప్రభుత్వం రూ.600 జమచేసి ఆ మొత్తాన్ని వేట నిషేధిత కాలంలో మత్స్యకారులకు అందించాల్సి ఉంటుంది. చిన్న మొత్తమైనప్పటికీ ఆ సమయాల్లో మత్స్యకారులకు పెద్ద రిలీఫ్ కలిగేది. వేట నిషేధిత కాలంలో రిలీఫ్ రాకపోయినా ఆ తరువాత విడుదలైనప్పుడు మత్స్యకారులకు ఏదో ఒక రూపంలో అవసరాలను తీరుస్తూనే ఉంటుంది. ఈ స్కీమ్‌ను ప్రభుత్వాలు కనుమరుగు చేశాయి.

## మెరుగుకు బదులు మరుగు

సముద్రంలో వేట సాగించే మత్స్యకారులకు అదే ప్రధాన జీవనాధారం. గంగమ్మ తల్లిని నమ్ముకొని రోజుల తరబడి సముద్రంలో వేట సాగిస్తూ ఉంటారు. వేటాడగా వచ్చిన చేపలను విక్రయించుకొని మత్స్యకారులు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. రిలీఫ్ కం సేవింగ్స్ స్కీమ్ వంటి పథకాలను మరింత మెరుగుపరచి మత్స్యకారులకు మరింత ఆసరా కల్పించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చివరకు పథకాలను మరుగున పడేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం తన వాటా నగదు విడుదల చేయలేదన్న సాకుతో రాష్ట్ర ప్రభుత్వం అంతే ఊపులో తన వాటా నగదును నిలిపివేసింది. వాస్తవానికి సముద్రంలో వేట నిషేధించిన సమయంలో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల జీవన భృతి కింద కొంత నగదు చెల్లిస్తోంది. రిలీఫ్ కం సేవింగ్స్ స్కీమ్‌ను కూడా కొనసాగిస్తూ ఉంటే మత్స్యకారులకు కొంత ఆసరాగా ఉండేది.

# ఏమైంది?


శవ పంచనామా రిపోర్టు తయారు చేస్తున్న పోలీసులు



సౌమ్య తన చెల్లెలకు వాట్సాప్‌లో పెట్టిన మెసేజ్

**కనిగిరి:** రాజేష్ చెడు వ్యవసానాలే ఆ కుటుంబంలో చావు బజా మోగించాయి. జల్సాలకు అలవాటుపడిన రాజేష్ తప్పటడుగు వేయడం..జైలు పాలవ్వడం.. తల్లిదండ్రుల ఆదరణ కరువవ్వడం..ఆర్థికంగా ఆదరించే వారు లేక పోవడం.. వెరసీ తీవ్ర మానసిక క్షోభకు గురై భార్య పిల్లలతో సహా ఆత్మహత్యకు పాల్పడాల్సి వచ్చిందా.. అన్న అనుమానాలు ఆయన బంధువులు, కుటుంబ సభ్యుల్లో వ్యక్తమవుతున్నాయి. కనిగిరికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు హనుమంతారెడ్డి, మహాలక్ష్మమ్మ దంపతుల రెండో కుమారుడు రాజేష్ (37) తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి వైజాగ్‌లో గురువారం ఆత్మహత్యలకు పాల్పడిన విషయం తెలిసిందే. వీరి స్వగ్రామం హెచ్‌ఎంపాడు మండలం పెదగోగులపల్లి. తండ్రి హనుమంతారెడ్డి చాలకాలం దోడ్డిచింతలలో టీచర్‌గా పనిచేశారు. అనంతరం సుమారు 22 ఏళ్ల క్రితం కనిగిరి పట్టణంలోని కొత్తపేట పెద కరణం బజార్‌లో సొంత ఇల్లు నిర్మించుకుని అక్కడే నివసిస్తున్నారు.

### సొంత అన్న కుమార్తెనే కిడ్నాప్

రాజేష్ ఉరఫ్ దేవిరెడ్డి రాజేశ్వరరెడ్డి 2016 మార్చి 31న అన్న దేవిరెడ్డి శ్రీను (టీచర్) రెండో కుమార్తె సహస్రను కనిగిరిలో పట్టపగలు కిడ్నాప్ చేశాడు. నిందితుడు రాజేష్‌ను పోలీసులు విజయవాడలో అరెస్టు చేశారు. రాజేష్ చెర నుంచి పాపను క్షేమంగా కాపాడారు. ఈమేరకు అతడిపై కనిగిరి పోలీస్‌స్టేషన్‌లో కిడ్నాప్ కేసు నమోదై ఉంది.

ఐటీఐ చదివిన రాజేష్ జల్సాలకు అలవాటు పడ్డాడు. కనిగిరిలో రెండు మూడు వ్యాపారాలు చేసినా కలిసి రాలేదు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటూ ఓ టెలికాం సంస్థలో నెల్లూరులో కొన్ని రోజులు సూపర్‌వైజర్‌గా పనిచేశాడు. ఆ తర్వాత సంసారాన్ని విజయవాడకు మార్చాడు. రెండేళ్లు అక్కడే ఉన్నాడు. మళ్లీ అక్కడ ఉద్యోగం వదిలి ఖాళీగా తిరుగుతూ విలాస జీవితానికి అలవాటు పడ్డాడు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఇరుక్కున్నాడు. దానికి తోడు కుటుంబ సభ్యుల ఆదరణ లేదు. తల్లిదండ్రులు అన్న కుటుంబంతోనే సన్నిహితంగా ఉంటున్నారు.

దీంతో అన్న శ్రీను కుంటుంబంపై ద్వేషం పెంచుకున్నాడు. నగదు కోసం అన్న కూతురు సహస్రను కిడ్నాప్ చేసి రూ.50 లక్షలు డిమాండ్ చేసి పోలీసులకు పట్టుబడ్డాడు. అప్పట్లో కేవలం ఆర్థిక సమస్యల కారణంగా, ఆస్తి పంపకాలు చేయడం లేదనే తాను పాపను కిడ్నాప్ చేసినట్లు పోలీసులకు రాజేష్ వెల్లడించాడు. అప్పట్లో పెద్ద మనుషుల సమక్షంలో రాజేష్‌కు తల్లిదండ్రులు కొంతమేర ఆర్థిక సర్దుబాటు చేసినట్లు తెలిసింది. కొంత కాలంగా వైజాగ్‌లో ఉంటున్న రాజేష్ ఇటీవల తల్లిదండ్రుల వద్దకు వచ్చి వెళ్లినట్లు సమాచారం. తండ్రితో మాట్లాడని రాజేష్ తల్లితోనే ఎక్కువగా మాట్లేవాడని తెలిసింది.

### పాపం చిన్నారులు

రాజేష్ తప్పులు చేసినా అభం శుభం తెలియని చిన్నారులు విష్ణు, జాహ్నవిలను విషమిచ్చి చంపడంపై కనిగిరి వాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పిల్లలు వారేం చేశారంటూ బంధువులు కలత చెందారు. ఆస్తి పంపకాలు చేసి ఉంటే ఇంత అఘాయిత్యం జరిగి ఉండేది కాదమోనని చర్చించుకుంటున్నారు. రాజేష్ ఆత్మహత్యకు పాల్పడే ముందు చివరి క్షణంలో రాసిన సూసైడ్ నోట్‌లో ఏముందనే దానిపై పట్టణంలో తీవ్ర చర్చ జరుగుతోంది.

### వైజాగ్ వెళ్లని రాజేష్ తల్లిదండ్రులు

తల్లిదండ్రులు హనుమంతారెడ్డి, ఆదిలక్ష్మమ్మలు కుమారుడు, కోడలు, మనవళ్ల శవ పంచనామాకు వైజాగ్ వెళ్లలేదు. రాజేష్ అన్న శ్రీనివాసులురెడ్డి మాత్రమే వెళ్లాడు. తాము పూర్తి అనారోగ్యంగా ఉన్నామని, కాళ్లు చేతులు పనిచేయక నడవలేని స్థితిలో ఉన్నందున శవపంచనామాకు వెళ్లలేక పోతున్నట్లు కనిగిరి పోలీసులకు వారు లిఖిత పూర్వకంగా రాసిచ్చారు. నలుగురి మృతదేహాలను శనివారం కనిగిరి తీసుకు రానున్నట్లు మృతుడి తండ్రి హనుమంతారెడ్డి తెలిపారు. మనుమరాలి కిడ్నాప్ ఘటన జరిగినప్పటి నుంచి రెండో కొడుకు రాజేష్ తనతో ఎప్పుడూ మాట్లాడలేదని.. అప్పుడప్పుడూ వచ్చి తల్లితో మాత్రమే మాట్లాడేవాడని చెప్పారు.

### వేదన తీరనిది..

**విశాఖపట్నం:** విశాఖపట్నం సమీపంలో ఆరిలోవలో గురువారం జరిగిన ఓ కుటుంబం సామూహిక ఆత్మహత్యల వెనుక కుటుంబ గొడవలే కారణంగా పోలీసులు భావిస్తున్నారు. పోలీసుల సమాచారంతో శుక్రవారం చెన్నై నుంచి సౌమ్య తల్లిదండ్రులు గురుస్వామి, భాగ్యలక్ష్మి, బంధువులు విశాఖ చేరుకున్నారు. ముందుగా ఆరిలోవ పోలీసులను కలిసి జరిగిన విషయం తెలుసుకున్నారు. అక్కడి నుంచి వారు కేజీహెచ్ మార్చురీకి చేరుకున్నారు. మార్చురీలో మృతదేహాలను చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. రాజేష్ మృతి చెందినట్లు ఆరిలోవ పోలీసులు అతడి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చినా శుక్రవారం రాత్రి వరకూ ఎవరూ రాలేదు. రాజేష్ మృతదేహానికి సంబంధించి పోస్టుమార్టం చేసేందుకు శవ పంచనామా జరగలేదు. శుక్రవారం, శనివారం రాజేష్ బంధువులు వస్తేనేగానీ ఆయన మృతదేహానికి పోస్టుమార్టం జరగదు.

### దంపతుల మధ్య తగాదాలు లేవు



సౌమ్య, రాజేష్ మధ్య ఎటువంటి తగదాలు లేవు. 2010లో వివాహమైంది. రాజేష్ అప్పట్లో సిగ్నల్ టవర్స్‌లో పనిచేసేవాడు. అల్లుడు మంచోడు. అల్లుడు తల్లిదండ్రులు, అల్లుడు అన్నయ్య మధ్య కొంతకాలంగా వైరం నడుస్తోంది. బుధవారం రాత్రి సౌమ్య ఫోన్ చేసి అమ్మా అన్నం తిన్నావా.. అని అడిగింది. అప్పుడు కూడా నాతో ఏమీ చెప్పలేదు. బాగానే మాట్లాడింది.

– **భాగ్యలక్ష్మి**, సౌమ్య తలి

### ఎప్పుడూ అలా మాట్లాడలేదు



కుమార్తె గురుబాల (సౌమ్య) చాలా మంచిది. నాన్న నీవు మమ్మల్ని చాలా ఆదుకున్నావు. నిన్ను ఇక బాధపెట్టలేనని రెండు రోజుల కిందట ఫోన్లో చెప్పింది. అమ్మాయి నాతో ఎప్పుడూ సరిగ్గా మాట్లాడేది కాదు. అలాంటిది ఇలా చెప్పడంతో కొంత ఉద్వేగానికి గురయ్యా. కుటుంబమంతా ఇలా చనిపోవడానికి కారణమేంటో తెలియడం లేదు. కుమార్తె రాసిన సూసైడ్ నోట్ ప్రకారం విచారణ చేపట్టాలి.

– **గురుస్వామి**, సౌమ్య తండ్రి

# హమ్మయ్య..

- బాలుడి కిడ్నాప్ కథ సుఖాంతం
- ఏడు గంటల్లోనే కేసును ఛేదించిన పోలీసులు
- బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింత
- ప్రధాన నిందితుడు బాలుడి తండ్రి వద్ద గతంలో డ్రైవర్‌గా పనిచేసిన యువకుడే
- పోలీసులు పన్నిన వలలో చిక్కిన గుంటూరుకు చెందిన బోడా పవన్
- రూ.70 లక్షలు తీసుకునేందుకు వచ్చి పోలీసులకు చిక్కిన ప్రధాన నేరగాడు
- మరో నలుగురు యువకుల పరారీ
- కేసు పూర్వాపరాలు వివరించిన ఎస్పీ సత్య ఏసుబాబు


నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సత్య ఏసుబాబు, పక్కన ఇతర పోలీసు అధికారులు, ఎస్పీ వెనుక ఉన్న నిందితుడు


బాలుడు గుర్రం ప్రణవ్

**ఒంగోలు క్రైం:** జిల్లాలోనే సంచలనం సృష్టించిన బాలుడి కిడ్నాప్ కథ సుఖాంతమైంది. నగరానికి చెందిన ఐదో తరగతి విద్యార్థి గుర్రం ప్రణవ్ గురువారం సాయంత్రం కిడ్నాపైన విషయం తెలిసిందే. ఏడు గంటల్లోపే పోలీసులు బాలుడిని రక్షించి నిందితుడిని కటకటాల వెనక్కి నెట్టారు. ఎస్పీ బి.సత్య ఏసుబాబు శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలంయలోని ఐటీ కోర్ సెంటర్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కిడ్నాప్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఎస్పీ కథనం ప్రకారం.. తాళ్లూరు మండలం తూర్పు గంగవరంలో పాల డెయిరీ నిర్వహిస్తున్న గుర్రం ప్రసాద్ ఒంగోలు నగరం లాయర్‌పేటలో నివాసం ఉంటున్నాడు. అతని చిన్న కుమారుడు స్కూల్ నుంచి ఇంటికి వస్తుండగా దుండగులు కిడ్నాప్ చేసి కారులో ఎత్తుకెళ్లారు. రాత్రి ఏడు గంటలకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంటే గురువారం అర్ధరాత్రి రెండు గంటలకే కిడ్నాప్‌కు గురైన బాలుడిని పోలీసులు సురక్షితంగా రక్షించి తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడి తండ్రి ప్రసాద్ వద్ద గతంలో డ్రైవర్‌గా పనిచేసిన ఒంగోలు ఇస్లాంపేటకు చెందిన షేక్ వసీం అక్రమ్ ప్రధాన నిందితుడిగా గుర్తించి కటకటాల వెనక్కి నెట్టారు. బాలుడి తండ్రిని రూ.70 లక్షలు డిమాండ్ చేసిన కిడ్నాపర్లు ఆ డబ్బులు తీసుకునేందుకు గుంటూరు నగర శివారు ఫ్లయి ఓవర్ వద్దకు వచ్చారు. గుంటూరు జిల్లా యడ్లపాడు మండలం బోయపాలేనికి చెందిన బోడా పవన్ సాయికుమార్‌ను పోలీసులు వలపన్ని పట్టుకున్నామన్నారు. ప్రధాన నిందితుడు ఒంగోలు ఇస్లాంపేటకు చెందిన మాజీ డ్రైవర్ షేక్ వసీం అక్రమ్‌తో పాటు బంగారం పనిచేస్తున్న లాయర్‌పేటకు చెందిన ఆదిమూలపు ఈశ్వరాచారి (ఇతనే బాలుడిని కారులో బలవంతంగా ఎక్కించింది), ఒంగోలు బాలాజీ నగర్‌కు చెందిన పాండురంకి ధనుంజయ రావు, ప్రధాన నిందితునికి తెలిసిన మరో వ్యక్తి పరారీలో ఉన్నారు. వీరంతా ముందు రోజు గద్దలగుంట పరిసరాల్లో రహస్య ప్రదేశంలో ఉండి పథక రచన చేశారు.

### రెండు బ్యాచ్‌లుగా ఏర్పడిన నిందితులు

బాలుడిని కిడ్నాప్ చేసిన షేక్ వసీం అక్రమ్ ముఠా రెండు బ్యాచ్‌లుగా ఏర్పడ్డారు. ఫోన్ చేసి డబ్బులు కోసం బెదిరిస్తోంది ఒక బ్యాచ్. బాలుడిని కిడ్నాప్ చేసి రహస్య ప్రాంతానికి తరలించింది మరి బ్యాచ్. బాలుడిని కిడ్నాప్ చేసిన తర్వాత బాలుడి ఇంటి వద్ద ఒక మహిళను రహస్యంగా కాపలా పెట్టారు. కారులో డబ్బు తీసుకొని ప్రసాద్‌తో పాటు మరో వ్యక్తి తన ఇంటి వద్ద కారు ఎక్కితే వెంటనే ఆ మహిళ నిందితులకు ఫోన్ చేసింది. వంటరిగా రమ్మంటే కారులో మరో వ్యక్తి ఎందుకు వస్తున్నారంటూ కిడ్నాపర్లు మళ్లీ బాలుడి తండ్రికి ఫోన్ చేశారు. అంటే కిడ్నాపర్లు ఎంతటి నెట్‌వర్క్ ఉపయోగించారో అర్థమైంది. ఆ తర్వాత రూ.70 లక్షలు కాకున్నా ఎంతో కొంత తొలుత ఇవ్వాలని, లేకుంటే బాలుడిని చంపేస్తామని బెదిరించడం ప్రారంభించారు. ప్రసాద్ ఫోన్ బిజీ వస్తే ఏం పోలీసులకు ఫోన్ చేస్తున్నావా.. అయితే నీ కుమారుడు నీకు దక్కడని బెదిరించారు. చివరకు గుంటూరు నగరం శివారులో ఫ్లయి ఓవర్ వద్ద డబ్బు కోసం వచ్చిన పవన్ సాయి కుమార్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎనిమిది పోలీస్ బృందాలు వలపన్ని పట్టుకున్నారు. అతడితో బాలుడు ఉన్న కిడ్నాపర్లకు పోలీసులు ఫోన్ చేయించారు. బాలుడికి ఎలాంటి ప్రాణాపాయం లేకుండా చూడాలని, లేకుంటే పరిస్థితులు దారుణంగా ఉంటాయని డీఎస్పీ బి.శ్రీనివాసరావు కిడ్నాపర్లను హెచ్చరించడంతో అర్ధరాత్రి 2.30 నుంచి 3 గంటల మధ్యలో ఇంటికి సమీపంలో బాలుడిని వదిలి పారిపోయారు.

### పోలీసులకు అభినందనలు

ఏడు గంటల్లోపే బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన ఒంగోలు డీఎస్పీ బి.శ్రీనివాసరావు బృందాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఒన్ టౌన్ సీఐ ఎండీ ఫిరోజ్, రూరల్ సీఐ ఎం.మురళీకృష్ణ, ఎస్‌ఐలు నాయబ్ రసూల్, మస్తాన్‌వలి, ప్రసాద్, రాజారావు, సురేష్, ఖాదర్ బాషా, ఏఎస్‌ఐ బాబూరావు, హెచ్‌సీ మాల్యాద్రి, కానిస్టేబుళ్లు అహ్మద్ బాషా, రమేష్, సురేష్‌తో పాటు ఇతర సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అందరికీ నగదు బహుమతులు అందించి ప్రోత్సహించారు.

### ఎస్పీకి కృతజ్ఞతలు: ప్రసాద్, బాలుడి తండ్రి

మా కుమారుడిని సురక్షితంగా అప్పగించిన ఎస్పీ బి.సత్య ఏసుబాబుకు కృతజ్ఞతలు. కిడ్నాపర్లు డబ్బులు తీసుకురమ్మన్న చోటుకు అర్ధరాత్రి 12 గంటలకు చేరుకున్నాం. నేను ఒంటరిగా కారు నడుపుకుంటూ వెళ్తుంటే వెనుక సాధారణ వ్యక్తులు మాదిరిగా ఒంగోలు డీఎస్పీ బి.శ్రీనివాసరావు బృందం నన్ను అనుసరించింది. అర్ధరాత్రి 12 గంటల నుంచి 2 గంటల వరకు విపరీతమై చలిని కూడా లెక్కచేయకుండా డీఎస్పీ, ఆయన సిబ్బంది మా బిడ్డను కాపాడేందుకు పడిన కష్టం చెప్పలేనిది. నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టిన అందరికీ కృతజ్ఞతలు.

## భవిష్యం

**మేషం:** ముఖ్య నిర్ణయాలలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దైవ దర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

**వృషభం:** పనుల్లో స్వల్ప అవరోధాలు. ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆరోగ్య భంగం. రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.

**మిథునం:** బాకీలు వసూలు అవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు హోదాలు.



**కర్కాటకం:** కుటుంబ సమస్యలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

**సింహం:** అప్రయత్న కార్యసిద్ధి. పోటీపరీక్షల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు.

**కన్య:** కొత్త రుణాలు చేస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్య భంగం. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

**తుల:** ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి. సంఘంలో గౌరవం. కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. వృత్తి, వ్యాపారాలు సజావుగా కొనసాగుతాయి.

**వృశ్చికం:** నూతన ఉద్యోగ యోగం. ముఖ్య నిర్ణయాలు. మీ ఆశయాలు నెరవేరతాయి. స్థిరాస్తి లాభం. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు.

**ధనుస్సు:** శ్రమకు ఫలితం కనిపించదు. ఉద్యోగ యత్నాలు నిరాశ కలిగిస్తాయి. ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

**మకరం:** బంధువుల నుంచి సమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. వ్యాపారాలలో గందరగోళం. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

**కుంభం:** కొత్త మిత్రులు పరిచయం అవుతారు. శుభవార్తలు అందుతాయి. వ్యవహారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు.

**మీనం:** విద్యార్థులు శుభవార్తలు అందుకునే అవకాశం ఉంది. వ్యవహార విజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. దైవ దర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

## ఒంగోలులోని బుక్ షాపుల ఫోన్ నంబర్లు

| | |
|---|---|
| శ్రీ శ్రీనివాసా అండ్ కో, గాంధీరోడ్డు– | 08592–232607 |
| శ్రీనివాసా ఎంటర్ ప్రైజెస్, కర్నూల్‌రోడ్డు– | 239525 |
| ప్రసాద్ బుక్ డిపో– | 233984 |
| శ్రీబాలాజీ బుక్ డిపో– | 232235 |
| విజయ ఎంటర్‌ప్రైజెస్, కర్నూల్‌రోడ్డు– | 236987 |
| రాజరాజేశ్వరి బుక్‌డిపో, కర్నూల్‌రోడ్డు– | 234274 |
| సురేష్ బుక్‌డిపో, ట్రంక్‌రోడ్డు– | 234314 |
| జయ ఎంటర్‌ప్రైజెస్, ట్రంక్‌రోడ్డు– | 233405 |
| విజయ బుక్‌డిపో, నియర్ బాలకృష్ణా థియేటర్– | 237428 |
| కీర్తి ఎంటర్‌ప్రైజెస్– నెల్లూరు బస్టాండు ఎదురు– | 234865 |
| శ్రీమారుతీరాం ఎంటర్‌ప్రైజెస్, ట్రంకురోడ్డు– | 236704 |
| శ్రీవెంకటేశ్వరా బుక్‌డిపో, గాంధీరోడ్డు– | 232176 |
| శ్రీ నిరంజన్ బుక్స్ అండ్ స్టేషనరీ, అంజయ్యరోడ్డు– | 231807 |
| స్టూడెంట్ బుక్ సెంటర్, ట్రంకురోడ్డు– | 281145 |
| చిన్నశెట్టి బుక్ సెంటర్, ట్రంకురోడ్డు– | 229697. |

## ఆటోమొబైల్స్

| | |
|---|---|
| పయనీఆర్ ఆటోమోటివ్స్ | 226344 |
| రాజు ఆటోమొబైల్స్ | 237104 |
| శివశక్తి ఆటోమొబైల్స్ | 233243 |
| ఎంఆర్ బ్రదర్స్ ఆటోమొబైల్స్ | 237544 |
| పయనీర్ ఆటోమొబైల్స్ | 234979 |
| కళ్యాణం ఆటోట్రేడర్స్ | 280979 |
| స్నేహ ఆటోమొబైల్స్ | 224808 |
| వంశీ ఆటోమొబైల్స్ | 239495 |
| శ్రీసాయిరామ ఆటోమొబైల్స్ | 236359 |
| జయభారతి ఆటోమొబైల్ | 234568 |
| కుమార్ ఆటో ఎలక్ట్రానిక్స్ | 234179 |
| హమీద్ ఆటోమొబైల్స్ | 234004 |
| లీడర్ ఆటోమొబైల్స్ | 231008 |
| ఎం.జి. బ్రదర్స్ ఆటోమొబైల్స్ | 238027 |
| శ్రీ రామ ఆటోమొబైల్స్ | 239266 |
| సుదర్శన్ ఆటోమొబైల్స్ | 238535 |
| అప్సర ఆటోమొబైల్స్ | 237454 |
| సిటిజన్స్ ఆటోమొబైల్స్ | 233454 |
| శ్రీ గాయత్రి ఆటోమొబైల్స్ | 236862 |
| విజయ ఆటోసేల్స్ కార్పోరేషన్ | 234944 |
| శ్రీ గణేష్ ఆటోమొబైల్స్ | 220219 |
| రాజు ఆటోమొబైల్స్ | 237104 |
| శ్రీనివాస ఆటోమొబైల్స్ | 220468 |
| భారత్ ఆటోమొబైల్స్ | 238156 |
| మయూరి ఆటోమొబైల్స్ | 238696 |
| మికో ఇండస్ట్రీయల్ లిమిటెడ్ | 234335 |
| విష్ణుప్రియ టివిఎస్, ఒంగోలు | 235551/235559 |
| పయనీర్ హోండా | 98481 05448 |
| శ్రీ లక్ష్మి ఆటో ఏజెన్సీ | 282877 |
| షైన్ ఇంజినీరింగ్ కంపెనీ | 200304 |
| పయనీర్ ఆటోవరల్డ్ గుంటూరు ప్రైవేట్ లిమిటెడ్ | 91000 25033 |
| పయనీర్ ఆటోవరల్డ్ | 88866 65448 |
| శ్రీ లీలా ఆగ్రో సర్వీసెస్ | 85007 95541 |

## షాపింగ్ మాల్స్

| | |
|---|---|
| కళానికేతన్ – | 223666 |
| సిరికళా షాపింగ్‌మాల్– | 225001, 225002 |
| అంబికా లైఫ్‌స్టైల్– | 221525, 237196 |

### ఫర్నీచర్‌మాల్

| | |
|---|---|
| డమ్‌రో– | 280500 |
| ఫర్నీచర్‌వరల్డ్– | 644611, 283254 |

## జ్యూవెలర్స్ షాపులు

| | |
|---|---|
| అన్నమయ్య జ్యూవెల్స్– | 280256 |
| నల్లమల్లీస్ గోల్డ్ హౌస్ – | 223425 |
| శివశంకరీ జ్యూవెలర్స్– | 239011 |
| శ్రీను జ్యూవెలర్స్ | 232376 |
| మధురిమ సిల్వర్‌మార్ట్– | 237248 |
| కె.వి. జ్యూవెలర్స్– | 227526 |
| హరిప్రియ జ్యూవెలర్స్– | 238089 |
| విశ్వనాథ్ జ్యూవెలర్స్ – | 236971 |
| వెంకటసాయి సిల్వర్‌మార్ట్ – | 237179 |
| కె.కె. డైమండ్ హాల్ – | 234280 |
| గుప్తాస్ గోల్డ్ హౌస్ – | 233810 |
| ఎస్ఎస్ జ్యూవెలర్స్– | 232385 |
| రాజు జ్యూవెలర్స్– | 232570 |
| రవి జ్యూవెలర్స్– | 236559 |
| బిఎంఆర్ జ్యూవెలర్స్– | 232571, 220751 |
| ఆర్‌కె జ్యూవెలర్స్– | 236305 |

## ఒంగోలులోని హోటళ్లు

| | |
|---|---|
| మౌర్య– | 235656 |
| పూర్ణిమ– | 236666 |
| అభిలాష్– | 234171 |
| అంజతా– | 233236 |
| హిందూస్తాన్– | 233023 |
| హర్ష– | 234258 |
| నవభారత్– | 233399 |
| రాజధాని– | 233681 |
| సాగర్– | 232432 |
| శ్రీ కన్య లాడ్జి– | 233240 |
| సరోవర్– | 284001, 284002, 284003 |
| వైష్ణవి– | 231069 |
| అలంకార్ లాడ్జి– | 233219 |
| మానస లాడ్జి ఎ/సి– | 283181, 283182 |
| అంజతా లాడ్జి– | 234482 |
| అన్నపూర్ణ లాడ్జి– | 233264 |
| అశోక్ లాడ్జి– | 234275 |
| బాలాజీ లాడ్జి – | 233183 |
| హనుమాన్ లాడ్జి– | 233141 |
| మనోరమ లాడ్జి– | 233280 |
| శ్రీలేఖ లాడ్జి– | 233366 |
| అపూర్వ– | 233785 |
| ఆర్యభవన్– | 236185 |
| శ్రీనివాసా– | 232117 |
| మురారి గార్డెన్ రెస్టారెంట్– | 9949234444 |
| మోహన్ లాడ్జి– | 280320 |
| కోలాస్ – | 232045 |
| విష్ణు లాడ్జి – | 9640934009 |

## ఎలక్ట్రానిక్స్ అండ్ హోమ్‌నీడ్స్

| | | | |
|---|---|---|---|
| సూర్య ఎలక్ట్రానిక్స్– | 237405 | మోడరన్ ఎలక్ట్రానిక్స్ – | 233683 |
| దీప్తి ఎలక్ట్రానిక్స్– | 221047 | సాయి ఎలక్ట్రానిక్స్– | 233274 |
| దేవత ఎలక్ట్రానిక్స్ – | 223577 | లతీఫ్ ఎలక్ట్రానిక్స్– | 234505 |
| వినీల ఎలక్ట్రానిక్స్– | 235062 | నరేంద్ర ఎలక్ట్రానిక్స్– | 233491 |
| సుకుమార్ ఎలక్ట్రానిక్స్– | 236131 | చైతన్య ఎలక్ట్రానిక్స్– | 233762 |
| నవత ఎలక్ట్రానిక్స్– | 234234 | శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రానిక్స్– | 232944 |
| క్రోన్ విజన్ – | 236814 | ఇస్మాయిల్ ఎలక్ట్రానిక్స్– | 236703 |
| శ్రీనివాస రేడియో హోమ్– | 232545 | కృష్ణసాయి ఎలక్ట్రానిక్స్– | 236690 |
| హరి టి.వి.హోమ్– | 234206 | వల్లూరమ్మ ఎలక్ట్రానిక్స్– | 22060 |
| సిసికెఆర్ హోమ్– | 223007 | మాధవి ఎలక్ట్రానిక్స్– | 238292 |
| క్వాలిటీ ఎలక్ట్రానిక్స్ – | 233539 | ఎస్ఆర్ ఎలక్ట్రానిక్స్– | 226279 |
| శ్రీ సాయి ఎలక్ట్రానిక్స్– | 230797 | రవి ఎలక్ట్రానిక్స్– | 236241 |
| ప్రొఫిషినల్ ఎలక్ట్రానిక్స్– | 235740 | ఓ.కె. ఎలక్ట్రానిక్స్– | 237115 |
| వీడియో ఎలక్ట్రానిక్స్– | 236591 | సత్యనారాయణ ఎలక్ట్రానిక్స్– | 232319 |
| హరి ఎలక్ట్రానిక్స్– | 236481 | గాయత్రి ఎలక్ట్రానిక్స్– | 234217 |
| గుడ్‌విల్ ఎలక్ట్రానిక్స్– | 234237 | శ్రీ గాయత్రి ఎలక్ట్రానిక్స్– | 232119 |
| విజయ ఎలక్ట్రానిక్స్– | 232275 | విజయసారథి ఎలక్ట్రానిక్స్ – | 233683 |
| శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రానిక్స్– | 234325 | సమీరా ఎలక్ట్రానిక్స్ – | 231727 |
| విజయమాధురి ఎలక్ట్రానిక్స్– | 233945 | శ్రీ గణేష్ ఎలక్ట్రానిక్స్– | 237627 |
| అలీ ఎలక్ట్రానిక్స్– | 233827 | డిజిటల్ స్క్వేర్– | 232620 |

## బుల్లితెర


W

### SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

| | |
|---|---|
| ఉ.06.30 | గుడ్ మార్నింగ్ |
| ఉ.07.30 | కేఎస్ఆర్ లైవ్ షో |
| ఉ.08.00 | న్యూస్ ఫీచర్ |
| ఉ.08.30 | రీజనల్ న్యూస్ |
| ఉ.09.30 | మ్యాగజీన్ స్టోరీ |
| ఉ.10.30 | న్యూస్ ఫీచర్ |
| ఉ.11.30 | పొలిటికల్ కారిడార్ |
| మ.12.00 | మూవీ మ్యాటర్స్ |
| సా.04.30 | మార్గం |
| సా.05.00 | స్పీడ్ న్యూస్ |
| సా.05.30 | ఉర్దూ న్యూస్ |
| సా.06.00 | రీజనల్ న్యూస్ |
| రా.08.00 | సాక్షి న్యూస్ |
| రా.08.30 | బతుకు చిత్రం |
| రా.09.00 | న్యూస్ 360 |
| రా.09.30 | జ్యూక్ బాక్స్ |
| రా.10.30 | మూవీ మ్యాటర్స్ |

### టీవీలో ఈరోజు సినిమాలు




**జెమిని మూవీస్**
ఉ.07.00 సిరి సిరి మువ్వ
ఉ.09.30 సీతాకోకచిలుక
మ.12.00 రణధీర
సా.06.00 పెళ్లాంతో పనేంటి
రా.09.00 అదృష్టం





**మూవీస్ నౌ**
ఉ.10.20 శాన్ ఆండ్రియాస్
మ.12.35 క్యాసినో రాయల్
మ.03.30 ద యాక్సిడెంటల్ స్పై
సా.05.15 ఎపిక్ మూవీ
రా.09.00 జర్నీ 2



**హెచ్‌బీవో**
ఉ.07.28 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.10.41 కొల్లాటరల్ బ్యూటీ
మ.12.27 ద డార్క్ నైట్ రైజెస్
సా.05.16 పుస్ ఇన్ బూట్స్
రా.09.00 ద కంజ్యూరింగ్




**స్టార్ మూవీస్**
ఉ.06.08 హోటల్ ట్రాన్సిల్వేనియా
ఉ.07.55 బేబీస్ డే ఔట్
మ.01.52 డాక్టర్ స్ట్రేంజ్
సా.04.11 చైనీస్ జోడియాక్
రా.09.00 థోర్ 2: ద డార్క్ వరల్డ్




**మా మూవీస్**
ఉ.09.30 దడ
మ.12.00 సాహసం
మ.03.00 రక్షణ
సా.06.00 మన్మథుడు
రా.09.00 ఊకొడతారా ఉలిక్కిపడతారా



**జీ సినిమా**
ఉ.04.45 బాంబే టు బ్యాంకాక్
ఉ.08.14 శివలింగ
ఉ.11.08 తారే జమీన్ పర్
మ.02.28 బాఘీ
రా.11.44 ఖేల్ పవర్ కా

## ప్రకాశం వాతావరణం

గరిష్టం : 31.3° | కనిష్టం : 20.1°



**నేడు :** చిరుగాలులు వీయవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉంటుంది. రాత్రి ఆకాశం నిర్మలంగా ఉంటుంది.
గరిష్టం 32 డిగ్రీలు, కనిష్టం 20 డిగ్రీలు.




**రేపు :** స్వల్పంగా చలిగాలులు వీయవచ్చు. ఆహ్లాదకరమైన ఉదయం. ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 32 డిగ్రీలు, కనిష్టం 20 డిగ్రీలు.



**సోమవారం :** గాలులు వీయవచ్చు. ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 33 డిగ్రీలు, కనిష్టం 21 డిగ్రీలు.

## తిరుమల సమాచారం



తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

**సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :**


**గదుల వివరాలు:**

| | | |
|---|---|---|
| ఉచిత గదులు | – | ఖాళీ లేవు |
| రూ.50 గదులు | – | ఖాళీ లేవు |
| రూ.100 గదులు | – | ఖాళీ లేవు |
| రూ.500 గదులు | – | ఖాళీ లేవు |

**సేవలు**

| | | |
|---|---|---|
| సహస్ర దీపాలంకరణ | – | ఖాళీ లేవు |
| వసంతోత్సవం | – | ఖాళీ లేవు |
| ఆర్జిత బ్రహ్మోత్సవం | – | ఖాళీ లేవు |

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : ఒంగోలు - శ్రీనివాసరావు : 9705347541 ; ఒంగోలు టౌన్ - కిషోర్ : 9705347546 ; ఒంగోలు క్రైం - మాల్యాద్రి : 9951760678 ; ఒంగోలు సెంట్రల్ - సువర్ణరాజు : 9063790999 ; ఒంగోలు టూటౌన్ - ఏడుకొండలు : 9618874024 ; ఒంగోలు అర్బన్ - రామకృష్ణ : 8520084565 ; ఒంగోలు కల్చరల్ - ఎంవీఎస్ శాస్త్రి : 9948409528; ఒంగోలు రూరల్ - కరుణాకర్ : 9959590335 ; కొత్తపట్నం - వెంకట్రావు : 9963873908




# 7న 5కే రన్

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలి
- కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశం




టీషర్ట్‌లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్

**ఒంగోలు టౌన్:** జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 7వ తేదీ జిల్లా వ్యాప్తంగా 5కే రన్ నిర్వహించాలని కలెక్టర్ వి.వినయ్‌చంద్ ఆదేశించారు. ఉదయం 6.30గంటలకు జిల్లా కేంద్రం, నియోజకవర్గ కేంద్రం, పురపాలక, నగర పంచాయతీల్లో 5కే రన్ ఘనంగా నిర్వహించాలన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించారు. 5కే రన్‌లో క్రీడా సంఘాలు, వాకర్స్ క్లబ్స్, కళాశాల విద్యార్థులను భాగస్వాములను చేయాలని సూచించారు. 5కే రన్‌కు సంబంధించి మంత్రులు, ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులతో చర్చించి నగరంలో రూట్ మ్యాప్, ప్రారంభ, ముగింపు ప్రదేశాలు నిర్ణయించి తెలియజేయాలని మునిసిపల్ కమిషనర్ వెంకటకృష్ణను ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంబులెన్స్, వైద్యులు సిద్ధంగా ఉండాలన్నారు. జన్మభూమి టీ షర్టులు, టోపీలు సిద్ధం చేయాలని సూచించారు.

**నాలుగు రోజుల్లో 11606అర్జీలు**

జిల్లాలో జరుగుతున్న జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో భాగంగా 4రోజుల్లో ప్రజల నుంచి 11606అర్జీలు వచ్చాయని వినయ్‌చంద్ వెల్లడించారు. వాటిలో ఇప్పటివరకు 1138అర్జీలు పరిష్కరించారని, 10468అర్జీలు పరిష్కరించాల్సి ఉందన్నారు. తాళ్లూరు, గుడ్లూరు తదితర మండలాల్లో అర్జీల అప్‌లోడ్ సరిగా జరగడం లేదన్నారు. ఈ నెల 6, 9వ తేదీల్లో తాను సమీక్షిస్తానన్నారు. ఆర్థికేతరమైన అర్జీలను ఈ నెల 10వ తేదీలోగా పరిష్కరించాలన్నారు. జన్మభూమి – మాఊరు కార్యక్రమానికి సంబంధించి ఈ నెల 11వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా మంచి గ్రామ పంచాయతీ, మండలం, నియోజకవర్గం, జిల్లాను ప్రకటిస్తారని, 20వ తేదీ విజయవాడలో సన్మానసభ ఉంటుందన్నారు.

**11న మెగా గ్రౌండింగ్ మేళా**

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, బ్రాహ్మణ కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులకు యూనిట్లు పంపిణీ చేసేందుకు ఈ నెల 11వ తేదీ మెగా గ్రౌండింగ్ మేళా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు, గ్రామ పంచాయతీ భవనాల ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలకు ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్–2 మార్కండేయులు, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు. జిల్లా క్రీడాశాఖ ముద్రించిన 5కే రన్ టీ షర్ట్‌లు కలెక్టర్ ఆవిష్కరించారు.

## నేడు కార్ రుణమేళా

**ఒంగోలు:** సిండికేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్థానిక ఎంఎస్ ఫంక్షన్ హాల్లో కారు రుణమేళా ప్రారంభిస్తున్నట్లు సిండికేట్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ హరీష్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు ఒంగోలు ఎమ్మెల్యే మేళాను ప్రారంభిస్తారన్నారు.

## ఆదిశైవ కార్యవర్గ సమావేశం

**ఒంగోలు కల్చరల్:** స్థానిక గాయత్రీ మందిరంలో శుక్రవారం జిల్లా ఆదిశైవ అర్చక సంఘ సమావేశాన్ని నిర్వహించారు. సత్య సీతారామ శర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అర్చక సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్.మాధవ శర్మను నియమించారు. జిల్లా అధ్యక్షుడు కారంచేటి శివరామకృష్ణ, సెక్రటరీ నగేష్‌కుమార్, ఏ.శివనాగరాజకుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

## అవినీతి నిర్మూలన- సామాజిక బాధ్యతపై సమావేశం

**ఒంగోలు:** అవినీతి నిర్మూలన– సామాజిక బాధ్యత అనే అంశంపై రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్ ఈ నెల 7న స్థానిక రంగాభవన్‌లో నిర్వహిస్తున్నట్లు ఒంగోలు సుపరిపాలనా వేదిక అధ్యక్షుడు తాటిపర్తి గోపాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి అవినీతి నిరోధక శాఖ ఒంగోలు డీఎస్పీ తోటప్రభాకర్ అతిథిగా హాజరవుతున్నారన్నారు. అవినీతి రహిత దేశాలైన నార్వే, డెన్మార్క్, న్యూజి లాండ్ దేశాల సరసన భారతదేశాన్ని చేర్చేందుకు నిఘా సంస్థలు, సామాజిక కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

**ఒంగోలు సెంట్రల్:** ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి బి.నరసింహులు మాదిగ డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ నిర్లక్ష్య ధోరణిని కనబరుస్తోందన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలన్నారు. ర్యాలీ బీజేపీ జిల్లా కార్యాలయం వరకూ నిర్వహించి పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ కృష్ణారెడ్డికి వినతి పత్రం ఇచ్చారు.ధర్మారావు మాదిగ. మస్తాన్ మాదిగ, చిరంజీవి, టి ఆనంద్, కె.సృజన్, విల్సన్ పాల్గొన్నారు.

## సీపీఎం మహాసభలను విజయవంతం చేయాలి

**ఒంగోలు టౌన్:** కనిగిరిలో జరగనున్న సీపీఎం జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ నగర శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక సుందరయ్య భవన్ వద్ద పార్టీ రాష్ట్ర నాయకుడు జాలా అంజయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో జిల్లాకు ఇచ్చిన తొమ్మిది వాగ్దానాలను నాలుగేళ్ల కాలంలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. సీఎం హామీలను ఎండగట్టడం, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తారన్నారు. సీపీఎం నగర కార్యదర్శి జీ రమేష్, నాయకులు పాల్గొన్నారు. స్థానిక సుం దరయ్య భవన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ఆర్టీసీ బస్టాండు, పాత మార్కెట్ సెంటర్, కొత్తపట్నం బస్టాండు, కలెక్టరేట్, మునిసిపల్ కార్యాల యం, కోర్టు సెంటర్, మంగమూరు డొంక మీదుగా బైపాస్ రోడ్డు వరకు సాగింది.

## క్విస్‌లో డిజిటల్ లైబ్రరీ ప్రారంభం



డిజిటల్ లైబ్రరీని ప్రారంభిస్తున్న నిడమానూరి నాగేశ్వరరావు

**ఒంగోలు:** స్థానిక క్విస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్ కాలేజీలో అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన డిజిటల్ లైబ్రరీని క్విస్ విద్యా సంస్థల అధ్యక్షుడు నిడమానూరి నాగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ లైబ్రరీలో వంద ఎంబీపీఎస్ స్పీడ్‌తో కూడిన ఇంటర్నెట్ సదుపాయం గల 50కుగా పై కంప్యూటర్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. డిజిటల్ లైబ్రరీలో ఈ –జర్నల్స్, ఈబుక్స్, డెల్‌నెట్, ఎన్‌పీటీఈఎల్, వీడియో లెక్చర్స్ వంటి అనేక రకాల అధునాతన సాంకేతికత కలిగిన ఆన్‌లైన్ కోర్సులతో కూడిన వివిధ రకాల విభాగాలు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో క్విస్ ఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ సీవీ సుబ్బారావు, క్విస్ విద్యాసంస్థల ప్రధాన గ్రంథాలయ అధికారి డాక్టర్ నల్లూరి శ్రీనివాస్ పర్యవేక్షించగా వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## 7న యాదవ మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం

**ఒంగోలు సెంట్రల్:** అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యవర్గ సమావేవశం ఈ నెల 7న నిర్వహించనున్నట్లు సభ జిల్లా అధ్యక్షుడు బొట్ల రామారావు తెలిపారు. స్థానిక సంఘ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు సమావేశం స్థానిక దిబ్బల రోడ్డులోని యాదవ భవన్‌లో జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం, అన్ని నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు తప్పని సరిగా పాల్గొనాలన్నారు.

## ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో అధిక ఫీజులు నియంత్రించాలి

**జేసీ–2ని కోరిన పీడీఎస్‌యూ నాయకులు**

**ఒంగోలు టౌన్:** జిల్లావ్యాప్తంగా నిరుద్యోగులకు ఆశలు చూపించి ఉద్యోగాలు వచ్చేలా శిక్షణ ఇస్తామంటూ అధికంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.రాజశేఖర్ కోరారు. జాయింట్ కలెక్టర్–2 మార్కండేయులను శుక్రవారం ఆయన చాంబర్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనధికారికంగా బోర్డులు పెట్టుకొని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామంటూ మాయమాటలు చెప్పి వారి నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. ఒకవైపు ప్రభుత్వం వివిధ రకాల చలానాల రూపంలో నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ, మరోవైపు కోచింగ్ సెంటర్లవారు వారికి ఇష్టమొచ్చినట్లు ఫీజులు వసూలు చేయడం వల్ల నిరుద్యోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. కొన్ని కోచింగ్ సెంటర్లకు ప్రభుత్వాలు సహకరిస్తుండటంతో నిరుద్యోగులను ఫీజుల దోపిడీకి గురి చేస్తున్నాయన్నారు. టెట్, డీఎస్సీలకు సంబంధించి రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేస్తున్నాయన్నారు. ఇక గ్రూప్స్‌కు అయితే వేలకు వేలు వసూలు చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల బయట ఫీజు బోర్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల వద్ద ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎం. ధన్‌రాజు, నగర అధ్యక్షుడు వీ జీవన్, నాయకులు ఏ అశోక్, ఎన్ యెహోషువా, కే రాంబాబు, మధు, చిన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 17 నుంచి సైన్స్ ప్రాక్టికల్స్

**ఒంగోలు:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2017–18 విద్యా సంవత్సరంలో బీఎస్సీ మొదటి సెమిస్టర్ సైన్స్ ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఓపెన్ యూనివర్శిటీ శర్మ కాలేజీ ప్రిన్సిపాల్ యం.శ్రీనివాసరావు, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ కె.గంగాధరరావు శుక్రవారం తెలిపారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కెమిస్ట్రీ, మధ్యాహ్నం 1.30 గంట నుంచి 7.30 గంటల వరకు జరుగుతాయన్నారు. ఈనెల 21 నుంచి 24 వరకు జువాలజీ ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, బోటనీ మధ్యాహ్నం 1.30 గంటల నుంచి సాయంత్రం 7 గంటలవరకు జరుగుతాయన్నారు. గణితం ప్రాక్టికల్స్ ఉదయం ఆంగ్ల మాధ్యమం, సాయంత్రం తెలుగు మాధ్యమంలో ఉంటాయని చెప్పారు.



# రోడ్డు రవాణా భద్రత బిల్లును పార్లమెంటులో పెట్టాలి

– ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా




కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

**ఒంగోలు టౌన్:** రోడ్డు రవాణా భద్రత బిల్లును సవరించి పార్లమెంటు సమావేశాల్లో పెట్టాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో ప్రతిపాదించిన చట్ట ప్రకారమైతే వాహనాల ఖరీదు అనూహ్యంగా పెరగడంతోపాటు విడిభాగాలు కూడా చట్టం అనుమతించిన కంపెనీల వద్దనే కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. దీంతో చిన్నపాటి దుకాణాలు పెట్టుకొన్నవారు దివాళా తీసే పరిస్థితులు నెలకొంటాయని చెప్పారు. ఓల్వా వంటి బహుళజాతి కంపెనీల ప్రవేశం అధికం అవుతుందన్నారు. ఫలితాలు వచ్చే రూట్లు ప్రైవేట్‌పరమై ప్రభుత్వ రంగం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీ మరింత నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఆర్టీఓ కార్యాలయాలు కూడా క్రమంగా మూతపడతాయన్నారు. ఇంధన వినియోగం, ట్రాఫిక్ జామ్‌లు, మరణాలు పెరిగిపోతాయని వివరించారు. వీటి ఫలితంగా రవాణా కార్మికులు జీవనోపాధి కోల్పోవడం, కొన్ని సందర్భాల్లో జైళ్లకు వెళ్లడం, జరిమానాల బారిన పడటం జరుగుతుందన్నారు. ఇలాంటి ప్రమాదకరమైన బిల్లును సవరించకుండా ఆమోదించవద్దని కోరారు. ధర్నాలో నాయకులు తంబి శ్రీనివాసులు, డి. రమేష్, ఎం. సుబ్బారావు, ఎస్‌డీ మస్తాన్‌వలి, శ్రీను, మల్లికార్జున్, పి. జయరాజ్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత సైన్స్‌ఫెయిర్‌కు శివాని విద్యార్థిని ఎంపిక



బహుమతి అందుకుంటున్న సాయికుసుమ

**ఒంగోలు:** రాష్ట్ర విద్యాశాఖ నెల్లూరులో ఈనెల 3 నుంచి 5వ తేదీవరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌లో స్థానిక శివాని పబ్లిక్ స్కూలుకు చెందిన విద్యార్థిని యు.వి సాయికుసుమ రూపొందించిన నాచురల్ వాటర్ ఫిల్టర్ ఉత్తమ ప్రదర్శనగా ఎంపికైంది. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్‌లో కూడా ఈమె ప్రథమ బహుమతి సాధించింది. శుక్రవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా కుసుమ బహుమతి అందుకుంది. అంతే కాకుండా ఈమె ప్రదర్శనను త్వరలో నిర్వహించే దక్షిణ భారతస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు కూడా ఎంపికచేశారు. సాయికుసుమ, ఆమెని ప్రోత్సహించిన గైడ్ టీచర్ ఎంవీ పవన్‌కుమార్‌కు శివాని అధినేత ఎన్.నాగేశ్వరరావు అభినందించారు.

# పేదలకు విద్య దూరం చేసే కుట్ర

**ఒంగోలు టౌన్:** విద్యారంగ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ వినోద్, సీహెచ్ సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎల్‌బీజీ భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను దశలవారీగా ఎత్తివేసేందుకు ప్రయత్నిస్తుందని చెప్పారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకొని విద్యారంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు ప్రకటించిన యూనివర్సిటీని, ట్రిపుల్ ఐటీని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు. సంక్షేమ వసతి గృహాల మూసివేతను ఆపివేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌లు, మెస్ చార్జీలు పెంచాలన్నారు. యర్రగొండపాలెంలో మోడల్ డిగ్రీ కాలేజీ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## నూతన అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నిక

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా 40వ మహాసభల్లో భాగంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సీహెచ్ వినోద్, కార్యదర్శిగా సీహెచ్ సుధాకర్ తిరిగి ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా ఆర్. చంద్రశేఖర్, కె. చిన్నపరెడ్డి, జి. ఆదిత్య, సహాయ కార్యదర్శులుగా ఎస్. ఓబుల్‌రెడ్డి, పి. విజయ్, ఎం. రవిలను ఎన్నుకున్నారు. వీరితోపాటు మరో 15 మందిని కార్యవర్గసభ్యులుగా ఎన్నుకున్నారు.

# మెగా మోసం!

**కొందరు తమ స్వార్థం కోసం కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారు. జిల్లాలో భూగర్భ జలాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు మంజూరు చేసింది. వాటర్‌షెడ్ సిబ్బంది, రాజకీయ నాయకులు నాసిరకం నిర్మాణాలు చేపట్టి జేబులు నింపుకున్నారు. నిర్మాణాలు పూర్తయిన తర్వాత ఒకటి, రెండు వర్షాలకే అవి కొట్టుకుపోతున్నాయి. ఎన్ని కోట్లు ఖర్చు చేసినా చుక్కనీరు నిలవకపోగా వాటర్‌షెడ్ పథకంలో చేపట్టిన నిర్మాణాలు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి.**


నాసిరకంగా నిర్మించిన నాడెప్ పిట్


శీలంవెంకటాంపల్లె వద్ద మూడు పర్యాయాలు బిల్లు తీసుకున్న కుంట


బేస్తవారిపేటలో కొట్టుకుపోయిన చెక్‌డ్యామ్ (ఫైల్)


పగుళ్లిచ్చిన అలుగు డ్యామ్

- మెగా వాటర్‌షెడ్ నిర్మాణాల్లో అక్రమాలు
- ఒకే కుంటకు మూడు పథకాల్లో బిల్లుల డ్రా
- రూ.9 కోట్లతో నాసిరకంగా నిర్మించిన నాడెప్ పిట్‌లు
- ఇప్పటికే పగుళ్లిచ్చిన్న నీటికుంటలు
- మామూళ్ల మత్తులో పట్టించుకోని అధికారులు

*గిద్దలూరు:* డీపీఏపీ, ఏపీఆర్‌ఎల్‌పీ, హరియాలీ, మెగా వాటర్‌షెడ్‌లు, సీఎల్‌డీపీ.. వంటి పథకాల పేరుతో భూగర్భ జలాలు పెంచి వ్యవసాయ భూముల సాగు విస్తీర్ణం పెంచాలని ప్రభుత్వం భావించింది. ఒక పని చేసి రెండు, మూడు బిల్లులు చేసుకున్నారే తప్ప భూగర్భ జలాలు పెంచిన దాఖలాలు కనిపించడం లేదు. రాచర్ల మండలం పాలకవీడు పంచాయతీ పరిధి శీలంవెంకటాంపల్లె సమీపంలో 348 సర్వే నంబర్‌లో పదేళ్ల క్రితం సీఎల్‌డీపీ పథకం కింద చెట్లు కొట్టి రాళ్లు తొలగించి కుంటలు నిర్మించారు. రెండేళ్ల తర్వాత పాలకవీడుకు మంజూరైన హరియాలీ వాటర్‌షెడ్‌లో కుంటను కొత్తగా చేసి మరో పర్యాయం రూ.లక్ష బిల్లు చేసుకున్నారు. 2011లో మంజూరైన మెగా వాటర్‌షెడ్‌లో అదే కుంటకు రివిట్‌మెంట్ నిర్మించి రూ.1.81 లక్షలు నొక్కేశారు. ఇదే గ్రామంలో కొండ ఆనుకుని ఉన్న 10 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు పక్కనే రూ.4 లక్షలతో రెండు కుంటలు నిర్మించారు.

### నిర్మాణాలకు బీటలు

మెగా వాటర్‌షెడ్ కింద చేపట్టిన పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో నిర్మించిన ఏడాదికే బీటలు వారుతున్నాయి. కొన్ని గ్రామాల్లో నిర్మించిన చెక్‌డ్యామ్‌లు చిన్నపాటి వర్షానికే కొట్టుకుపోయాయి. పాలకవీడు, సోమిదేవిపల్లె గ్రామాల్లో కుంటలకు నిర్మించిన అలుగు కట్టలు పగుళ్లతో వర్షం నీరు బయటకు వెళ్లేంతగా తయారయ్యాయి. గుడిమెట్టలోని మేడంవారిపల్లె సమీపంలో నిర్మించిన కుంట ఏటా కొట్టుకుపోతూనే ఉంది. గిద్దలూరు మండలం కృష్ణంశెట్టిపల్లె సమీపంలో సగిలేరుపై నిర్మించిన చెక్‌డ్యామ్ వర్షం నీటిలో కొట్టుకుపోయింది. బేస్తవారిపేట మండలం పూసలపాటు, కలగొట్ల గ్రామాల్లో నిర్మించిన చెక్‌డ్యామ్‌లు నామరూపాల్లేకుండా పోయాయి.

### నాడెప్ పిట్ నిర్మాణాల్లో అక్రమాలు

రైతులు పండించిన పంటలో ధాన్యం తీసుకుని మిగిలిన వ్యర్థాలకు నిప్పు పెట్టి కాల్చేస్తారు. అలాంటి పంటల వ్యర్థాలు, పశువుల పేడతో వర్మీ కంపోస్టు తయారు చేసి పంటలకు వేయడం ద్వారా రసాయనిక అవశేషాలు లేని దిగుబడులు సాధించవచ్చు. ఇందుకోసం మెగా వాటర్‌షెడ్ పథకం ద్వారా జిల్లాలో 9,110 పిట్లు నిర్మించి రూ.8.76 కోట్లు ఖర్చు చేశామని చెబుతున్నారు. వీటిని ఎక్కడా వినియోగిస్తున్న దాఖలాలు లేవు. రైతులకు వర్మీకంపోస్టు, నాడెప్ యూనిట్లను మంజూరు చేశారు. వర్మీకంపోస్టు యూనిట్‌కు రూ.20 వేలు, వర్మి నాడెప్‌కు రూ.9 వేలు చొప్పున మంజూరు చేశారు. వీటి నిర్మాణాల బాధ్యత సంబంధిత రైతులే చేపట్టాల్సి ఉన్నా అధికారులు, కాంట్రాక్టర్ల ద్వారా నిర్మాణాలు చేపట్టి అక్రమాలకు పాల్పడ్డారు. పాలకవీడు వంటి గ్రామాల్లో రైతులకు తెలియకుండానే వర్మి నాడెప్ తొట్లు నిర్మించారు. వాటికి కనీసం సిమెంట్ ప్లాస్టింగ్ చేయకపోవడంతో నిర్మాణాలు అలంకారప్రాయంగా మారాయి. వర్మీకంపోస్టు యూనిట్లకు పందిళ్లు వేయకపోవడంతో వానపాముల ఎరువు తయారీ ప్రశ్నార్థకంగా మిగిలింది.

### ప్రమాదకరంగా నిర్మాణాలు

వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలు పెంచేందుకు మంజూరైన ఇంజక్షన్ వెల్ నిర్మాణాలను ఎక్కడ పడితే అక్కడ నిర్మించడంతో అవి ప్రమాదకరంగా మారాయి. పాలకవీడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పక్కనే ఉన్న మొరస గుంతల్లో బోరు వేయించి అక్కడ 10 అడుగుల లోతున కుంట తవ్వారు. కుంటకు నీరు వచ్చే అవకాశం లేకున్నా పాఠశాల పక్కనే గుంతలతో పని కలిసి వస్తుందన్న ఆశతో కాంట్రాక్టర్ అక్కడే పనులు చేయిస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరరెడ్డి ప్రశ్నించినా పట్టించుకోకుండా నిర్మాణం పూర్తి చేయడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, కాంట్రాక్టర్ల కోసమే వాటర్‌షెడ్ పనులు చేస్తున్నారు తప్ప ప్రజలు, రైతుల కోసం నిర్మాణాలు చేపట్టడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

### కొన్ని బిల్లులు ఆపాం:

పాలకవీడుతో పాటు కొన్ని గ్రామాల్లో నాడెప్ పిట్‌ల నిర్మాణాల్లో అక్రమాలు జరిగాయని తెలిసింది. కొన్నిటికి బిల్లులు నిలిపేశాం. కొన్ని గ్రామాల్లో చెక్‌డ్యామ్‌లు కొట్టుకుపోయాయి. అందుకు బాధ్యులను సస్పెండ్ చేశాం. పనులు పరిశీలించి బిల్లులు చెల్లిస్తున్నాం.

– **సుధాకర్**, మెగా వాటర్‌షెడ్ ప్రాజెక్ట్ ఆఫీసర్, బేస్తవారిపేట

# ఉసురు తీసిన మద్యం మత్తు

### మురుగు కాలువలో పడి వ్యక్తి మృతి


మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ దేవ ప్రభాకర్

**సింగరాయకొండ:** ఓ వ్యక్తి మద్యం మత్తులో మురుగు కాలువలో జారిపడి మృతి చెందాడు. ఈ సంఘటన పట్టణంలోని సుందర్‌నగర్ సమీపంలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఉలవపాడు మండలం వీరేపల్లికి చెందిన కట్టా కలగయ్య (45) గురువారం సింగరాయకొండలోని తన బంధువుల ఇంటికి వచ్చాడు. బంధువులతో మాట్లాడి ఇప్పుడే వస్తానని చెప్పి బయటకు వచ్చి మద్యం తాగాడు.తిరిగి బంధువుల ఇంటికి వెళ్లే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు మురుగు కాలువలో పడి ప్రాణాలు కోల్పోయాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సీహెచ్ హాజరత్తయ్య తెలిపారు. మృతదేహాన్ని సీఐ ఆర్.దేవప్రభాకర్ పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని కందుకూరు ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్‌ఐ వివరించారు.

### కాలువలో పడి వివాహిత కూడా..

**అద్దంకి రూరల్:** ఓ వివాహిత ప్రమాదవశాత్తు సైడు కాలువలో పడి మృతి చెందింది. ఈ సంఘటన పట్టణంలో శుక్రవారం జరిగింది. మృతురాలి బంధువుల కథనం ప్రకారం.. పట్టణంలోని పసుమర్తిపాలెంలో పసుమర్తి బాబూరావు, మరియకుమారి (28) దంపతులు నివాసం ఉంటున్నారు. బాబూరావు కూలి పనులు చేస్తుంటాడు. ఈ క్రమంలో మరియకుమారి ఉదయాన్నే నిద్రలేచి దగ్గరలో ఉన్న పంపు వద్దకు వెళ్లి నీరు పట్టాలని భావించింది. తొలుత ఇంటి ముందు ఉన్న డ్రమ్మును శుభ్రం చేసేందుకు ముందుకు వంగింది. ప్రమాదవశాత్తు ఆ పక్కనే ఉన్న సైడు కాలువలో పడింది. కాలువలో తల చిక్కుకుపోవడంతో బురద నీరు నోట్లోకి వెళ్లాయి. కొద్దిసేపటి తర్వాత స్థానికులు గుర్తించి బయటకు తీయగా అప్పటికే మరియమ్మ మృతి చెందింది. వెంటనే ఇంట్లో నిద్రపోతున్న భర్తను లేపి విషయం తెలిపారు. భార్య చనిపోవడంతో భర్త కన్నీరుమున్నీరుగా రోదించాడు. పిల్లల ఆర్తనాదాలు మిన్నంటాయి. అందరితో స్నేహంతో మెలిగే మరియమ్మ అనుకోకుండా మృతి చెందడంతో కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.


మరియకుమారి మృతదేహం

# రైస్ మిల్లుపై విజిలెన్స్ దాడులు

- 265 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత
- 365 క్వింటాళ్ల ధాన్యం సీజ్


రైస్ మిల్లులో విచారణ చేస్తున్న విజిలెన్స్ డీఎస్పీ సుప్రజ, పక్కన సీఐలు

**చీరాల:** అక్రమ వ్యాపారానికి ఈపూరుపాలెం రైస్‌మిల్లులు అడ్డాగా మారాయి. చీరాల మండలం ఈపూరుపాలెంలోని శ్రీలక్ష్మి రైస్‌మిల్లు రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేయడంతో విజిలెన్స్ అధికారులు ఏడాదిలో రెండు సార్లు పట్టుకుని మిల్లు సీజ్ చేశారు. క్వింటాళ్ల కొద్దీ రేషన్ బియ్యం, ఆధారాలు లేని ధాన్యాన్ని విజిలెన్స్ అధికారులు సీజ్ చేసి మిల్లు యాజమానిపై కేసు నమోదు చేశారు. ఈ సంఘటన శుక్రవారం మండలంలోని ఈపూరుపాలెంలో జరిగింది. విజిలెన్స్ డీఎస్పీ ఈ.సుప్రజ కథనం ప్రకారం.. ఈపూరుపాలెం పోలీసుస్టేషన్ సమీపంలోని శ్రీలక్ష్మి రైస్ మిల్లులో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం నిల్వ చేయడంతో పాటు రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారనే సమాచారం విజిలెన్స్ అధికారులకు అందింది. విజిలెన్స్ డీఎస్పీ సుప్రజ ఆధ్వర్యంలో ఇద్దరు సీఐలతో పాటు ఎస్‌ఐలు మిల్లుపై దాడి చేశారు. 50 కిలోల బస్తాల్లో ఉన్న రేషన్ బియ్యాన్ని, ధాన్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

అనంతరం మిల్లును సీజ్ చేశారు. రైస్ మిల్లులో రేషన్ బియ్యం 565 క్వింటాళ్లు, 360 క్వింటాళ్ల ధాన్యం బస్తాలు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. రేషన్ బియ్యాన్ని చీరాలతో పాటు తోటవారిపాలెం, బోయినవారిపాలెం రేషన్‌డీలర్ల నుంచి కొనుగోలు చేసి శ్రీలక్ష్మి రైసుమిల్లులో రీసైక్లింగ్ చేసి బయట విక్రయిస్తుంటారని విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదులు అందాయి. విజిలెన్స్ డీఎస్పీ సుప్రజ విలేకరులతో మాట్లాడుతూ మిల్లు యాజమాని చక్కా ఆదిసూర్యప్రకాశరావుపై 6–ఏ, క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలకు సిఫార్సు చేశామని వెలడించారు. పట్టుకున్న రేషన్ బియ్యం, ధాన్యం విలువ రూ.13 లక్షలు ఉందని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై కలెక్టర్, జేసీకి నివేదిక ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. సీఐలు టీఎక్స్ అజయ్‌కుమార్, భూషణంతో పాటు ఎస్‌ఐలు జానీ, ఈడీటీ కృష్ణారావు, తహసీల్దార్ పాల్, వీఆర్వోలు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప యాత్ర

## మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండాడంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్

## మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



**సాక్షి, చిత్తూరు :** ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?

రైతు: సోనామసూరి సార్

జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?

రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..

జగన్: ఎంత దిగుబడి వస్తుంది?

రైతు: 25 బస్తాల వరకు..

జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?

రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.

జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?

రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది

జగన్: పాలలో అయినా మిగులుతోందా?

రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..

జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?

రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.



కదిలిన జగన్ సైన్యం



గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి



ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..





తలపాగా ఇ



నవరత్నాలు తెస్తా : అకా




చెల్లెమ్మ అభివాదం..


జగనన్న అభిమానం..


రాజన్న బిడ్డను చూడాలని..

## అనురాగ హారతి


గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు


**జనకెరటం :** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

**గుండె నిండా సంకల్పం..**
**లక్ష్య సాధనపై పట్టుదల..**
**ప్రజలతో మమేకమవ్వాలనే**
**బలమైన కాంక్ష..**
**ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..**
**వెంట అనుసరిస్తున్న వేలాది జనం..**

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మెండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగుని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్తానం.. రాజన్న వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబర పడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

# ఉత్సాహం

Praja Sankalpa Yatra



## ఆత్మీయ సెల్ఫీ


జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

## చిరు కానుక


యాదవ సంఘం నాయకుల కానుక

## విన్నపాలు


కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

## మనువడి ఆప్యాయత


గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

## దివ్యమైన భరోసా


సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..

## రైతు బిడ్డగా..


...లా చుట్టాలి..


...్కచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత


అధైర్యపడొద్దు అండగా ఉంటా..


**నేనున్నానని :** దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

## అభిమానం తోడుగా..


తాత కష్టం వింటున్న మనుమడు

# సాక్షి క్లాసిఫైడ్స్

**Education**

**ఉచిత కంప్యూటర్ శిక్షణ**

■**AP**గ॥ద్వారా ఉచితంగా కంప్యూటర్ ట్యాలీ స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించి జాబ్ కల్పించబడును. ఉచిత భోజనం, ఉచిత హాస్టల్ వసతి కలదు. **K.K.**కంప్యూటర్స్, ఒంగోలు. ✆ 94419 03162 [O-617579]

**Real Estate**

■ ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో మాజీ డిఫెన్/పారామిలటరీ ఫోర్సెస్ కాలని కొరకు ఒకే చోట 100-500 ఎకరాల అసైన్‌మెంట్, డికెటి పట్టాభూములు కావలెను. అమ్మదలచిన వారు ఏజెంట్స్ సం॥9849282079, 9618312389 [C-699313]

■నెల్లూరు రైల్వేస్టేషన్ నుండి కేవలం 6కి.మీ దూరంలో 11 మరియు 16 లక్షలకు మాత్రమే ఇల్లు నిర్మిస్తున్న మా లే అవుట్‌లో కొద్ది ఓపన్ ప్లాట్లు కలవు. సంప్ర : 85003 03535. [N-0900665]

■**SRK**రియల్టర్స్‌ః గుంటూరు సిటీ రాజధానిలో ఇళ్ళు, స్థలాలు,పొలాలు,డ్యూప్లెక్స్ హౌస్‌లు,విల్లాస్, ప్లాట్లు అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ కొనదలచిన/ అమ్మదలచిన సంప్ర॥ లోన్ సౌకర్యం కలదు. Ph: 72880 67678 [G-676443]

**SHOP FOR RENT**

■ఒంగోలు, లాయర్‌పేట గరుడా బేకరి ప్రక్కన 790SFT ఏరియాగల షాపు ATM సెంటర్, మెడికల్ గోడౌన్, కొరియర్స్, ఆఫీస్‌లకు అద్దెకివ్వబడును. సం॥ ✆ 80086 16094 [O-617586]

**Services**

**BUSINESS OFFER**

■శ్రీదుర్గా ఎంటర్‌ప్రైజెస్ః తక్కువ పెట్టుబడి నుండి పేపర్‌ప్లేట్ మెషిన్స్ అమ్మబడును. రా మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఫ్రీ. 5 సం॥ బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. Ph: 90520 22510 [G-676446]

■నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

■మీ ఇంటి వద్దనే ఉంటూ మీ ఖాళీ టైమ్‌లో వర్క్ చేయుట ద్వారా వారానికి అత్యధిక ఆదాయం సంపాదించే అవకాశం. అందరూ ఆహ్వానితులే (చీరాల,ఇంకొల్లువారికిప్రాధాన్యత.7287024261 [G-676708]

**గమనిక**

**సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.**

**GOLD FINANCE**



■**Gold Netic** బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

■సాయి గోల్డ్ ఫైనాన్స్-బంగారం బ్యాంకులలో మరియు ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 81868 32028, 95536 53719 [O-617578]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■బంగారం బ్యాంకులలో, ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టుపెట్టిన బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 7993635688 [G-627]

**కంప్యూటర్ జ్యోతిషాలయం**

■పుట్టిన తేది, టైమును బట్టి కంప్యూటర్ జాతక చక్రాలు, ఫలితములు, వాస్తు సలహాలు, న్యూమరాలజీ, అదృష్టరత్నాలు, రుద్రాక్షలు, దోషపరిహార యంత్రాలు కొరకు సంప్ర॥ గాయత్రీ జ్యోతిషాలయం, 60॥రోడ్, ఒంగోలు ✆ 98667 73982 [O-617543]

**MARRIAGE SERVICES**



■**L.V.**రెడ్డిమ్యారేజ్‌బ్యూరోలో అన్ని కులముల వారికి 1వ/2వ లేటుమ్యారేజ్ - డైవర్సీస్/ విడోయర్స్, పెన్షనర్స్(స్త్రీ/పు)దేశ,విదేశపెండ్లి సంబంధములు కుదర్చబడును.✆ 81420 11880, 89779 16880 [O-617577]

**AYURVEDA**

■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

**Wanted**

■ప్రముఖ / జూనియర్ కాలేజి నందు వర్క్ చేయుటకు అభ్యర్థులు కావలెను. మంచి జీతం + అలవెన్స్‌లు కలవు. Q: 10th / ఇంటర్ / డిగ్రీ A: కనీసం 22 సం॥. సంప్ర॥ ✆ 80743 50407, 99489 64777 [O-617712]

■**B.Tech** (సివిల్/మెకానికల్) **AgB.Sc** Horti-B.Sc, Ag.Engineering, M.Pharmacy అర్హత కలవారు టీచింగ్ చేయుటకు వెంటనే కావలెను. e-mail: bitscollegeresumes @ gmail.com సంప్ర॥ ✆ 95055 04217. [O-617584]

■బెల్లంకొండ విద్యా సంస్థలు-పొదిలిలో వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీ/పులు కావలెను. అర్హత: ఇంటర్/డిగ్రీ. జీ॥6-7వేలు. A: 30-40 సం॥, సంప్ర॥✆ 95055 04217. [O-617585]

■ప్రముఖ 3వీలర్స్ కంపెనీకి సేల్స్/సర్వీస్/స్పేర్స్ ప్రకాశం జిల్లా ఆథరైజ్డ్ డీలర్‌కు జిల్లా వ్యాప్తంగా పనిచేయుటకు సేల్స్‌మేనేజర్స్-02, వర్క్స్ మేనేజర్-01, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-02, స్పేర్ పార్ట్ అసిస్టెంట్-01, సర్వీస్ అడ్వైజర్-01 కావలెను. ✆ 79873 29375, 76809 42143 [O-617583]

■ ఒంగోలులోని ప్రముఖ లేడీ టైలరింగ్ షాప్ నందు పనిచేయుటకు అనుభవం గల లేడీ టైలర్స్ వెంటనే కావలెను. సంప్ర॥ ✆ 98499 05674, 94405 17968 [O-617582]

■పవన్ ఆటోఫైనాన్స్ నందు జిల్లాలో అన్ని మండలాలకు సేల్స్ / రికవరీ ఎగ్జిక్యూటివ్స్, ఒంగోలు, మార్కాపురం, గిద్దలూరు ఆఫీస్‌లకు లేడీ టెలికాలర్స్ కావలెను ✆ 90001 02999 [O-617581]

■ఒంగోలు - విజయ్‌కంప్యూటర్ ఎడ్యుకేషన్ నందు M.S ఆఫీసు, Tally + GST, స్పోకెన్ ఇంగ్లీష్ ఫేకల్టీ & ఆఫీస్ స్టాఫ్ (F) కావలెను. ✆ 93989 29211, 99855 18991 [O-617706]

■అన్ని ప్రముఖ బ్యాంకుల మొక్క అన్ని లోన్స్‌కు సంబంధించిన ఆథరైజ్డ్ ఏజెన్సీ SRS Capital LLP నందు పనిచేయుటకు M/F సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ టీమ్‌లీడర్స్ కావలెను ✆ 90007 93579 [O-617580]

■పయనీర్ హోండా సర్వీస్ విభాగం కందుకూరు, ఒంగోలు బ్రాంచ్‌లకు వర్క్స్ మేనేజరు, కంప్యూటర్ ఆపరేటర్స్(M),టెలికాలర్స్,టెక్నీషియన్స్,సర్వీస్ అడ్వయిజర్స్ సూపర్‌వైజర్స్ కావలెను. ✆ 91009 11007 [OA-320]

■**TV-4G** న్యూస్ ఛానల్ నందు కందుకూరు, కొండపి నియోజకవర్గాలలో మండలాల వారిగా ఈవెంట్ వర్క్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను ✆ 94417 18244, 94943 20769 [O-617576]

■పార్ట్‌టైమ్ / ఫుల్ టైమ్ గృహిణులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, వ్యాపారస్తులకు Newlife అందించే గొప్పఅవకాశము. సంప్ర॥ ✆ 95816 68626, 70754 01224, 98855 36630 [O-617546]

■షేర్‌లు ఆపరేటింగ్ చేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ - 2 కావలెను. సంబందిత రంగంలో అనుభవము & ఒంగోలు లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర॥ ఇస్మాయిల్ గ్రూప్ ✆ 88869 99993 [OA-324]

■అర్జంట్‌గా కావలెను. ప్రముఖ సంస్థలో పనిచేయుటకు ITI, డిప్లమో, డిగ్రి, బి.టెక్ (ఆల్) టెలీకాలర్స్, కం॥ ఆపరేటర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ సె॥స్టాఫ్ కావలెను ✆ 80964 28398 [O-617571]

■కనుమూరి హాస్పిటల్ నందు ANM నర్సింగ్ స్టాఫ్ మరియు సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. సంప్ర॥ ✆ 96188 77557 [G-1901]

■ ప్రముఖ సిమెంట్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేయుటకు డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. Qly: 10th Pass ఆపైన. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: ✆ 9640141999. [B-595840]

■జాబ్ గ్యారెంటి మీ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన కం॥లో సూపర్‌వైజర్లు, టింలీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ॥10,000 పైన OT+బోనస్ 2వేలు రూం+మీల్స్ ఫ్రీ సం॥ 9703417043, 8367642170 [C-699306]

■మీ దండోరా టి.వి.చానల్‌లో పని చేయుటకు జిల్లాల వారీగా రిపోర్టర్స్, కెమెరామెన్, నియోజకవర్గాల వారీగా రిపోర్టర్స్ కావలెను. సంప్రదించండి : 83310 68064, 97019 66097 [N-867084]

■మీ జిల్లాల్లోని ఏరియాల్లో గల కం॥లకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, టీమ్‌లీడర్స్ ITI ఆల్‌ట్రేడర్స్ కావలెను. జీతం : 12,600/- OTతో 18000/-,బోనస్ 2500/- రూం+భో॥ ఫ్రీ. ఫోన్ : 99639 80829, 99513 57728. [V- 306]




■ ఒంగోలులోని ప్రముఖ థియేటర్ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్ లేడీస్ & బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 7013043258, 9010317787. [B-699654]

■ఉచిత హోటల్ మేనేజ్‌మెంట్ 2 నెలల కోర్సులు ఉచితభోజనవసతి.అర్హతః10th ఆపైన. వయస్సుః 18-30సం॥ ప్లేస్‌మెంట్ చూపించబడును. సంప్రః 81258 94085, 81422 82564 [G-676052]

■ఉద్యోగ అవకాశాలు **AP** నందు అర్హతః 10th-మాస్టర్‌డిగ్రీ.ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్రః Techno Fin IT Solustion Pvt. Ltd. లక్ష్మీపురం, గుంటూరు. 90303 15618, 90303 15620 [G-676345]

■ చీమకుర్తిలోగల ప్రఖ్యాత గ్రానైట్ క్వారికి 10th, 5'8",75Kgs, 4సం. Exp. సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, PF, ఇన్సూరెన్స్ & డ్యూటీపై ఫ్రీ మీల్స్+రూం. ✆ 7660031600, 9490106223. [B-699658]

■ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నవ్యాంధ్ర రాజధాని అమరావతి CRDA అనుమతి పొందిన ప్లాట్లు అమ్ముటకు ఏజెంట్లు కావలెను. 88975 44844 [G-72]

■హోమ్‌నీడ్ ప్రొడక్ట్స్ సేల్స్ చేయుటకు మండలాల వారీగా స్త్రీ/పు॥కావలెను.సొంత మండలంలోనే పని చేసుకునే అవకాశం.Evergreenఏజెన్సీస్,గుంటూరు. జీతం+ఇన్‌సెంటివ్+బోనస్+TA. Ph: 9542885185 [G-676442]

■బేస్తావారిపేట, కొండేపి పరిసర ప్రాంతాలలో గ్యాస్ కంపెనితరుపున సర్వేవర్క్‌చేయుటకు యువతి యువకులు కావలెను. ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్నవారికి ప్రాధాన్యత.Cont: 9989554733, 9866221377 [G-676424]

■ **Hyderabad** లో మా కంపెనీలో జాబ్ చేయుటకు యువకులు కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 12,000/-+ ఇన్సెంటివ్స్ (నో టార్గెట్), Q:10th/ఇంటర్/ డిగ్రీ పాస్/ ఫెయిల్, కన్సల్టెన్సీ కాదు. ఫ్రెషర్స్‌కు 2 నెలలు Training ఇచ్చి ఫిక్స్‌డ్ సాలరీ ఇవ్వబడును. వయస్సు: 18-28Yrs. అమీర్‌పేట్, Hyd. Maathru Bhoomi Housing Pvt. Ltd. ఫోన్: 9849973149. [HA-5500]

■ పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695931]

■ **Wanted Medical Representatives for** ONGOLE HQS. Fresh or 1 Year experienced. Contact: SERON Pharma Pvt. Ltd. Cell: 96009 80499, 96009 1356. [N-179]

**వివరాలకు సంప్రదించండి :**
**క్లాసిఫైడ్స్ : ఒంగోలు**
**90102 02856**
**90102 02762**

# జీవుడు-దేవుడు ఒక్కటే

- మహోన్నతం భారతీయ సంస్కృతి
- మహా సహస్రావధాని డాక్టర్ గరికిపాటి నరసింహారావు



ఆర్‌వీఎస్ భరద్వాజను సత్కరిస్తున్న ప్రరసం ప్రతినిధులు, గరికిపాటి నరసింహారావు

**ఒంగోలు కల్చరల్:** మనసుల్లోని అహంకారాన్ని, అజ్ఞానాన్ని తొలగించుకుంటేనే నిజమైన జ్ఞానం బోధపడుతుందని మహా సహస్రావధాని డాక్టర్ గరికిపాటి నరసింహారావు అన్నారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తాతా కల్యాణ మండపంలో ఏర్పాటైన సాహిత్య సభలో ఆయన ముఖ్య ఉపన్యాసకునిగా ప్రసంగించారు. హృదయాన్ని నిద్రపుచ్చి ఒళ్లంతా ఊగేలా నృత్యం చేయడం పాశ్చాత్య సంస్కృతైతే హృదయాన్ని స్పందింపచేయడం, మనిషిని మహోన్నతునిగా తీర్చిదిద్దడం భారతీయ ఆధ్యాత్మికత గొప్పదనమని వివరించారు. సాహిత్యంలో భారతదేశం ప్రపంచ దేశాల్లో మహారాజు వంటిదన్నారు. జీవుడు, దేవుడు ఒక్కటేనని గ్రహించాలని ప్రబోధించారు. మతాచారాల్లో శాస్త్రీయ దృష్టి ఉందన్నారు. అయితే మూఢ భక్తి, అంధ విశ్వాసాలు అనర్థదాయకమని స్పష్టం చేశారు. అరచేతి రేఖలలో, నుదుటి రేఖలలో అదృష్టం ఉండదని మనిషి కర్మిష్టిగా మారితేనే ప్రయోజనమని వివరించారు. కుల, మత భేదం తొలగాలని, కులాల వారీగా వన భోజనాలు జరిపే సంప్రదాయం పోయి అన్ని కులాల వారితో సామరస్యంగా జీవించగలిగే దృష్టి పెంపొందాలని అన్నారు. భగవంతుని తేజస్సు అనేక రూపాలు ధరించి అనేక నామాలతో, రూపాలతో వెలుగొందుతుందని వెల్లడించారు. జిల్లా రచయితల సంఘం చేస్తున్న సాహిత్య సేవను గరికిపాటి అభినందించారు. శాసనమండలి సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి ముఖ్య అతిథిగా అభినందనలు తెలిపారు. జిల్లా రచయితల సంఘం కార్యక్రమాలకు తనవంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షుడు సోమేపల్లి వెంకట సుబ్బయ్య ప్రరసం కృషిని ప్రస్తుతించారు. ప్రరసం అధ్యక్షుడు బి హనుమారెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించి సంఘం కార్యక్రమల తీరుతెన్నులను వివరించారు. కార్యక్రమంలో భాగంగా కవులు ఆర్‌వీఎస్ భరద్వాజ, పింగళి పాండురంగారావు, అయినాల కనకరత్నాచారిలతోపాటు అతిథులను నిర్వాహకులు సన్మానించారు. సంఘం ప్రధాన కార్యదర్శి పొన్నూరు వెంకట శ్రీనివాసులు, కోశాధికారి వై.కొండారెడ్డి, సంఘ సభ్యులు పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో సాహిత్యాభిమానులు హాజరయ్యారు. శనివారం సాయంత్రం 6 గంటలకు జరిగే సభలో ప్రముఖ సినీ గేయరచయిత సుద్దాల అశోక్‌తేజ, డీఆర్‌ఓ డాక్టర్ ఎస్.ప్రభాకర రెడ్డి, చలపాక ప్రకాష్, ప్రజానాట్య మండలి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నల్లూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొంటారు.

## పెన్షన్ సాధన సమితి ఏర్పాటు

- ఈ నెల 9 నుంచి తాలూకా ప్రధాన కేంద్రాల్లో ధర్నాలు
- వెల్లడించిన ఏపీఎన్‌జీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌జీఓ అసోసియేషన్ నాయకులు

**ఒంగోలు సబర్బన్:** పెన్షన్ సాధన సమితి జిల్లా కమిటీని స్థానిక ఎన్‌జీఓ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం ఎన్నుకున్నారు. రాష్ట్ర సాధన సమితి పిలుపు మేరకు ఏర్పాటైన సమితి జిల్లా కన్వీనర్‌గా ఏపీ ఎన్‌జీఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండి శ్రీనివాసరావును సమితి జిల్లా కన్వీనర్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ నుంచి జిల్లాలోని అన్ని ప్రధాన తాలూకా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సాధన సమితిలో సభ్యులుగా ఏపీయూటీఎఫ్ కార్యదర్శి పి.రమణారెడ్డి, ఏపీటీఎఫ్ బాధ్యులు(1938) కెవిజి.కీర్తి, ఏపీఎన్‌జీఓ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కె.శరత్ బాబు, ఏపీటీఎఫ్(257)ఎం.మోహన్‌రెడ్డి, ఏపీఎస్‌టీయూ చల్లా శ్రీనివాసరావు, పీఆర్‌టీయూ పులి శ్రీనివాసరావు, పీఆర్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సీహెచ్.శ్రీనివాసులు, ఏపీ సీపీఎస్ నాయకులు సుద్దపల్లి ప్రసాద్, ఏపీ నాలవ తరగతి ఉద్యోగులు సంఘం పి.చెంచయ్య, ఏపీసీపీఎస్ నాయకులు కొత్తపల్లి మంజేష్‌లు కమిటీలో నియమితులయ్యారు. సమావేశంలో అసోసియేషన్ నాయకులు అడకా స్వాములు, ఆర్‌సీహెచ్.కృష్ణారెడ్డి, ఎన్.శ్రీనివాసులు, కె.శివ కుమార్, సయ్యద్ నాసర్ మస్తాన్‌వలి, ఆదిశేషు, ఆర్.పున్నయ్య, లక్ష్మయ్య, ప్రసాద్, మహిళా నాయకులు బి.పద్మకుమారి, ఎన్‌వి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

# చీడ, పీడల నివారణతోనే నువ్వుల్లో అధిక దిగుబడి



- సాగుకు అదును ఇదే
- కేవీకే శాస్త్రవేత్త గురువుగారి రమేష్

ఒంగోలు టూటౌన్:

నూనె గింజల్లో ముఖ్యమైంది నువ్వు పంట. చాలా పురాతన కాలం నుంచి సాగులో ఉంది. నువ్వులో అన్‌శాచ్యురేటెడ్ కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉండటం వలన ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిలో ఓలిక్ ఆమ్లం 41 శాతం, లినోలిక్ ఆమ్లం 44 శాతం ఉన్నాయి. ఈ నువ్వు పంటను ప్రస్తుత రబీ పంటగా డిసెంబర్ నుంచి జనవరి నెల వరకు విత్తుకోవచ్చు. అతి తక్కువ సమయంలో తక్కువ వనరులతో అధిక నికర ఆదాయాన్ని పొందవచ్చు.

వేసవిలో ఆరుతడి పంటగా నువ్వు పంటను వేసినప్పుడు చీడపీడల బెడద తక్కువగా ఉండి మంచి నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని కేవీకే శాస్త్రవేత్త జి.రమేష్ సూచించారు. ఈ పంట సాగుకు అనువైన నేలలు, విత్తన శుద్ధి, సస్యరక్షణ చర్యల గురించి రైతులకు తెలియజేస్తున్నారు.

**నేలలు:**

ఈ పంటకు తేలిక రకం ఇసుక, గరప నేలలు శ్రేష్టం. నీరు నిలిచే ఆమ్ల, క్షార గుణాలు కలిగిన నేలలు పనికిరావు.

**నేల తయారీ:**

నువ్వులు బాగా మొలకెత్తడానికి మొక్క స్థిరత్వానికి బాగా దుక్కి దున్నిన మెత్తటి నేల అవసరం. భూమిని మెత్తటి దుక్కి వచ్చేలా 2–4 సార్లు దున్ని చదును చేయాలి. దుక్కి బాగా తయారు చేస్తే నువ్వు మొలక శాతం తగ్గకుండా ఉంటుంది.

**విత్తనం విత్తుకునే పద్ధతి**

పొలం బాగా తయారు చేసుకున్న తర్వాత ఎకరానికి 2.5 కిలోల నుంచి 3 కిలోల విత్తనం ఎద పెట్టుకోవలసి వస్తుంది. నువ్వు గింజలు చాలా చిన్నవి కాబట్టి విత్తనానికి మూడింతల ఇసుక కలిపి గొర్రు వరుసల మధ్య 30 సెంమీ, మొక్కల మధ్య 15 సెం.మీ ఎడం ఉండేలా విత్తుకోవాలి.

**విత్తన శుద్ధి**

విత్తనం ద్వారా వ్యాపించే పైటోఫ్తోరా ఎండు తెగులు, కాండం కుళ్లు తెగులు నుంచి కాపాడటానికి 1 కిలో విత్తనానికి 3 గ్రాముల, మ్యాంకోజెబ్ లేదా కాప్టాన్‌తో విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

**విత్తనాలు నాటుకునే సమయం**

ఈ నెల నుంచి జనవరి 15 వరకు విత్తుకోవచ్చు.

**రకాలు:**

**ఎలమంచిలి-17:** పంట కాలం 75–80 రోజులు, ఎకరానికి 3 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. గోధుమ రంగు విత్తనం.

**ఎలమంచిలి-66 (శారదా):** లేత గోధుమ రంగు విత్తనం బూడిద, ఆకుమచ్చ తెగుళ్లను తట్టుకుంటుంది. రబీకాలానికి అనుకూలం. 75 రోజులకు కోతకు వస్తుంది. ఎకరానికి 4–5 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది.

**రాజేశ్వరి:** తెల్లగింజ రకం ఇది. ఈ రకం బూడిద తెగులును తట్టుకుంటుంది. రబీ కాలానికి అనుకూలమైన రకం. పంట 80 రోజులకు కోతకు వస్తుంది. ఎకరానికి 4–5 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది.

**హిమ:** స్వల్పకాలిక తెల్లగింజ రకం. కాయలు పొడవుగా ఉంటాయి. వెర్రితల తెగులును తట్టుకుంటుంది. పంట కాలం 80 రోజులకు కోతకు వస్తుంది. ఎకరానికి 5 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది.

**ఎరువులు**

ఎకరానికి 52 కిలోల యూరియా, 50 కిలోల సూపర్, 15 కిలోల పొటాష్ ఎరువులను ఆఖరు దుక్కిలో వేసుకోవాలి. యూరియాను రెండు సమభాగాలుగా విభజించి వాడుకోవాలి. మొదటి సగభాగం ఆఖరు దుక్కిలో మిగతా సగభాగం విత్తిన నెలరోజులకు వేసుకోవాలి.

**నీటి యాజమాన్యం:**

విత్తిన వెంటనే తడినివ్వాలి. పూత, కాయ, అభివృద్ధి గింజకట్టు దశలో తడులు తప్పని సరిగా ఇవ్వాలి. ఈ దశల్లో తడులు ఇచ్చినట్‌లెయితే దిగుబడులు పెరగడానికి అవకాశం ఉంది. విత్తిన తర్వాత 35–40 రోజు నుంచి 65–70 రోజుల వరకు నీటి ఎద్దడి లేకుండా చూడాలి.

**కలుపు నివారణ:**

పెండిమిథాలిన్ 30 శాతం లేదా అలాక్లోర్ 50 శాతం ఎకరాకు లీటరు చొప్పున ఏదో ఒకదానికి విత్తిన వెంటనే గాని, మరుసటి రోజున గాని పిచికారి చేయాలి. మొక్కలు మొలచిన 15 రోజులకు అదనపు మొక్కలు తీసివేయాలి.

**పురుగులు:**

రసం పీల్చే పురుగులైన తెల్లనల్లి, తామర పురుగులు, పచ్చదోమ పంట తొలిదశలో ఎక్కువగా ఆశించి నష్టపరుస్తాయి. పిల్ల పురుగులు, తల్లి పురుగులు ఆకు అడుగు భాగాన చేరి ఆకుల నుంచి రసాన్ని పీల్చేస్తాయి. అందువల్ల ఆకులు ముందుగా పాలిపోయి తర్వాత దశలో ఎండిపోతాయి. ఈ రకం పీల్చే పురుగుల నివారణకు ఎసిటామ్రైడ్-40 గ్రాములు లేదా థయోమిథాక్సామ్ 40 గ్రాములు ఎకరానికి పిచికారి చేసి నివారించుకోవచ్చు.

**వెర్రి తెగులు (ఫ్రిల్లోడ్):**

ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. తెగులు సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవై, పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా మారిపోయి కాయలు ఏర్పడవు. మొక్క ఎదుగుదల తగ్గి పైభాగంలో చిన్నచిన్న ఆకులు గుబురుగా ఉండి వెర్రి తల మాదిరిగా ఉంటుంది. ఈ తెగులు దీపపు పురుగుల ద్వారా వ్యాప్తి చెందుతుంది.

**నివారణ:**

రాజేశ్వరి, చందన, హిమ రకాలు ఈ తెగులును కొంత వరకు తట్టుకుంటాయి. తెగులు కనిపించిన వెంటనే తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. పైరుపై ఎసిటామప్రిడ్ ఎకరానికి 40 గ్రాములను పిచికారి చేయాలి.

# కేంద్ర మంత్రులతో ఒంగోలు ఎంపీ భేటీ



కేంద్రమంత్రులు స్మృతి ఇరానీ, పీయూష్ గోయల్‌తో మాట్లాడుతున్న ఎంపీ వైవీ సుబ్బారెడ్డి

**ఒంగోలు:** ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి శుక్రవారం పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. ప్రకాశం జిల్లాలోని సమస్యలను వారి దృష్టికి తెచ్చి పరిష్కరించాలని కోరారు. ఒంగోలులో త్వరితగతిన కేంద్రీయ విద్యాలయం నిర్మించాలని కేంద్ర హెచ్‌ఆర్‌డీ మంత్రి ప్రకాష్ జవదేకర్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఢిల్లీలో మంత్రి జవదేకర్‌ను కలిసిన ఎంపీ.. ఒంగోలు నగరంలో మాజీ సైనికులు, వెనుకబడిన వర్గాలు, కార్మికులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, ఒంగోలు పట్టణంలో కేంద్రీయ విద్యాలయం త్వరితగతిన ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు సంబంధించిన భూమి కూడా సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

**రైల్వే సమస్యలపై విజ్ఞప్తి..**

కేంద్ర రైల్వేశాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసిన ఎంపీ వైవీ జిల్లాలోని పలు రైల్వే సమస్యలపై విజ్ఞప్తి చేశారు. సింగరాయకొండ రైల్వేస్టేషన్ సమీపంలో గేటు దాటేందుకు పట్టాభినగర్, సోమరాజుపల్లి, క్రాంతినగర్, పట్టపుపాలెం, పాకల గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గిద్దలూరు పట్టణంలో రాచర్ల గేటు దాటేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ఇబ్బందులు తొలగాలంటే రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని కోరారు. ఒంగోలు ఎన్.అగ్రహారం గేటు ఎల్‌సి నంబర్ 207 వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జికి అనుమతులు మంజూరు చేశారని, కానీ ప్రజల విజ్ఞప్తి మేరకు దానిని రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, రాంనగర్ పదో లైనులో ఆర్‌ఓబీ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. నడికుడి–శ్రీకాళహస్తి రైల్వే లైను అలైన్‌మెంట్ సర్వే ప్రకాశం జిల్లాలో ప్రారంభమైనందున పొదిలి మండలం పొదిలి ప్రాంతంలో అక్కడ కూడా ఆర్‌ఓబి ఏర్పాటు చేయాలని రైల్వేమంత్రికి సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

**పొగాకు రైతుకు రూ.10 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలి..**

పొగాకు సాగును విరమించే రైతుకు రూ.10లక్షల నష్ట పరిహారం అందించాలని ఎంపీ సుబ్బారెడ్డి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి సురేష్ ప్రభును కోరారు. పొగాకు రైతు ప్రతి ఏటా నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారని, అందుకే పొగాకు పంటను స్వచ్ఛందంగా సాగు చేయని రైతులకు ఆదుకోవాలన్నారు. రైతులకు రాయితీపై ఇచ్చే పరికరాలను కూడా ఇవ్వకుండా, ఎరువులు ఇవ్వకుండా పొగాకు బోర్డు రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. బ్యారన్ క్యూరింగ్‌కు అవసరమయ్యే వెంచూరి పొయ్యి, గ్రేడింగ్‌కు టార్పాలిన్ పట్టలు, తెగుళ్ల నివారణకు లింగాకర్షణ బుట్టలు, జిగురు అట్టలను, నీటి సరఫరాకు సంబంధించి పీవీసీ పైపులు లాంటివి 25 నుంచి 50శాతం రాయితీపై రైతులకు అందించేవారని, కానీ వాటిని ప్రస్తుతం నిలిపివేయడం బాధాకరమని పేర్కొన్నారు. తక్షణమే వాటిని రాయితీపై ఇప్పించాలని కోరగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సుబ్బారెడ్డి తెలిపారు.

**చేనేతల, రేడియో సిగ్నల్స్‌పై వినతి..**

జిల్లాలోని చేనేతల సమస్యలు, జిల్లాలో ఎఫ్‌ఎం సిగ్నల్స్ నాణ్యమైన ప్రసారాలు అందుబాటుకు సంబంధించి కేంద్ర చేనేత, సమాచార ప్రసార శాఖామంత్రి స్మృతి ఇరానీని కలిసి వైవీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో రేడియో సిగ్నల్స్ మెరుగుపరచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. జిల్లాలో 110 కి.మీ. మేర తీరప్రాంతం విస్తరించి ఉందని, జాతీయ రహదారి ప్రాంతంలో ఇటు విజయవాడ కేంద్రం, అటు హైదరాబాద్ కేంద్ర ప్రసారాలు పూర్తిస్థాయిలో అందని పరిస్థితి నెలకొందన్నారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఎఫ్‌ఎం కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఒంగోలులో ఎన్‌హెచ్‌డీసీ ద్వారా చేనేతలకు సంబంధించి నూలు డిపో ఏర్పాటు చేసి నూలు సరఫరా, పట్టు సరఫరా 30 శాతం రాయితీతో ఇవ్వాలని, చేనేత కార్మికులకు, ఆరోగ్యం, బీమా కింద ఈఎస్సై హాస్పిటల్ గుర్తింపు కార్డులు ఇచ్చి ఉచిత వైద్యం అందించాలన్నారు. చేనేత కార్మికులకు పని కల్పించి గుర్తింపు కార్డు వచ్చేలా ఉండాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ సుబ్బారెడ్డి తెలిపారు.

# జగన్‌తోనే వెలిగొండ సాధ్యం

**ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్**



యర్రగొండపాలెం నరసాయపాలెం ప్రభపై నుంచి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్

**యర్రగొండపాలెం/ పుల్లలచెరువు:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పూర్తవుతుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎస్‌ఎన్‌పాడు ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ అన్నారు. యర్రగొండపాలెం మండలంలోని నరసాయపాలెం, పుల్లలచెరువు మండలంలోని చెన్నంపల్లిలో గుత్తికొండ రామయోగయ్య స్వామి తిరునాళ్ల సందర్భంగా గురువారం రాత్రి ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై నుంచి ఆయన మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం పశ్చిమ ప్రాంత ప్రజలపై చిన్నచూపు చూస్తోందని, 2018 నాటికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని గతంలో జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. ఇటీవల దర్శిలో జరిగిన జన్మభూమి సభలో పాల్గొన్న ఆయన ప్రాజెక్టును 2019లోపు పూర్తి చేస్తానంటున్నారని, నిధులు కేటాయించకుండా ఏవిధంగా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. తీవ్ర కరువు కాటకాలతో అలమటిస్తున్న జిల్లా ప్రజలను ఈ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని, జన్మభూమి గ్రామ సభలతోనే కాలం వెళ్ల బుచ్చుతున్నారని విమర్శించారు. గతంలో జరిగిన జన్మభూమి సభల్లో సమస్యలపై ఇచ్చిన అర్జీలకు ఇప్పటి వరకు మోక్షం లేదని, ప్రస్తుతం తీసుకునే వాటికి మోక్షం ఎప్పుడు కలుగుతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను ప్రజలు క్షమించరన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకోవటానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్రను చేపట్టారన్నారు. జగన్ సీఎం కావాలని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని, వారి కోరిక నెరవేరే రోజులు అతిదగ్గరలో ఉన్నాయన్నారు.

**వైఎస్సార్ సీపీలో చేరిన 20 కుటుంబాలు:**

ప్రభపై ఏర్పాటు చేసిన సభలో నరసాయపాలేనికి చెందిన 20 కుటుంబాల వారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీడీపీకి చెందిన కందుల వెంకయ్య, కందుల అనంతరాములు, చిమట గంగయ్య, చిమట గాలయ్య, కె.లక్ష్మినారాయణ, సుంకరి పెద్దవెంకటయ్య, ఉర్ల శివయ్య, మందల నారాయణలతోపాటు 20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వీరికి ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎంపీపీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు దొంతా కిరణ్‌గౌడ్, పుల్లలచెరువు మండల అధ్యక్షుడు ఉడుముల శ్రీనువాసరెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ జబీవుల్లా, నాయకులు కె.ఓబులరెడ్డి, వి.రామిరెడ్డి, ముసలారెడ్డి, జి.వెంకటేశ్వరరెడ్డి, కె.సత్యనారాయణ, పుల్లలచెరువు నాయకులు సుబ్బారెడ్డి, సీతారామిరెడ్డి, శ్రీనివాసరావు, కె.వీరయ్య, కె.జానకీరఘు, యోగివీరారెడ్డి, కె.యల్లయ్య, జబీఉల్లా, గాలిరెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చలో పొన్నూరు కరపత్రం ఆవిష్కరణ

**ఒంగోలు సెంట్రల్:** నవ్యాంధ్ర పార్టీ ఆధ్వర్యంలో చలో పొన్నూరు కరపత్రంను ఆవిష్కరించారు. స్థానిక అంబేడ్కర్ భవన్‌లో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కన్వీనర్ సంపత్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు, బహుజనులు అగ్రకుల పార్టీలను ఆశ్రయించి జీవిస్తున్నారన్నారు. ఈ నెల 20న పొన్నూరులో జరిగే సభకు ప్రతి ఒక్కరూ తరలిరావాలన్నారు. కార్యక్రమంలో ఏపీ దళిత మహా సభ జిల్లా అధ్యక్షుడు డి.శింగయ్య, పి. ఏసురత్నం, పి.రాఘవులు పాల్గొన్నారు.

## కొత్తపట్నం కార్యదర్శిగా మధుమాలతి

**కొత్తపట్నం:** కొత్తపట్నం కార్యదర్శిగా వి.మధుమాలతి బాధ్యతలు చేపట్టారు. దొనకొండ మండలం, ఇండ్లచెరువు క్లస్టర్‌లో కార్యదర్శిగా పనిచేస్తూ కొత్తపట్నం గ్రామానికి శుక్రవారం బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. కలెక్టర్, పంచాయతీ విభాగం ప్రకాశం జిల్లా ఉత్తర్వుల మేరకు బదిలీపై వచ్చానని చెప్పారు. నిస్పక్షపాతంగా ప్రజలకు సేవలు అందిస్తానన్నారు.

## రైల్వే ఫ్లైఓవర్ వద్ద రెండు బైకులు ఢీ

**– ఇరువురికి తీవ్ర గాయాలు**

**ఒంగోలు క్రైం:** నగరంలోని కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌కు అవతల ఉన్న రైల్వే ఫ్లై ఓవర్ ఎంట్రన్స్‌లో శుక్రవారం రాత్రి 9.30 గంటల సమయంలో రెండు బైకులు ఢీ కొన్నాయి. ఎదురెదురుగా వస్తున్న బైకులు వేగంగా వచ్చి ఢీ కొనడంతో బైకులపై ఉన్న ఇరువురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఒకరిని కొత్తపట్నం బస్టాండ్ సెంటర్–దర్గా సెంటర్ మధ్యలో ఉన్న ప్రైవేటు వైద్యశాలలో చేర్పించారు. మరొకరిని తొలుత ఒంగోలు రిమ్స్‌లో చేర్చారు. రిమ్స్‌లో చేర్చిన యువకుడు నగరంలోని ఓ ప్రైవేటు కాలేజీలో ఇంటర్ మీడియట్ చదువుతన్న పవన్ కుమార్‌గా గుర్తించారు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో నగరంలోని మరో ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి గురైన రెండో వ్యక్తికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

## కొత్తపట్నం సర్పంచ్‌కు పూర్తి బాధ్యతలు

**కొత్తపట్నం:** స్థానిక సర్పంచ్‌కు పూర్తి బాధ్యతలు అప్పగించారు. కొన్ని కారాణల వల్ల సర్పంచ్‌ను డీపీఓ ఆదేశాలు మేరకు తొలగించారు. దీంతో ఉప సర్పంచ్ మాకాని ఏడుకొండలకు సర్పంచ్ బాధ్యతలు అప్పగించారు. మూగ ధనమ్మ డీపీఓకు అర్జీ రూపంలో తెలిపారు. ఆయన పరిశీలించి సర్పంచ్‌గా కొనసాగాలని డీపీఓ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం సర్పంచ్‌గా కొనసాగుతుందని డీపీఓ తెలిపారు.

# ప్రజా శ్రేయస్సే గ్రామసభ లక్ష్యం

**– ఎమ్మెల్సీ మాగుంట శ్రీనివాసులరెడ్డి**

**ఒంగోలు అర్బన్:** ప్రజా శ్రేయస్సే జన్మభూమి–మా ఊరు గ్రామ సభ లక్ష్యం అని ఎమ్మెల్సీ మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు. ఈ మేరకు నగరపాలక పరిధిలోని బాలాజీ నగర్‌లో జరిగిన జన్మభూమి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు అర్హులైన వారు రేషన్ కార్డులు, పింఛన్లు ఇతర అవసరాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అన్ని శాఖల అధికారులతో నిర్వహిస్తున్న జన్మభూమి ప్రజలకు ఉపకరిస్తుందన్నారు. బాలాజీనగర్‌తో పాటు పెళ్లూరు, చెరువుకొమ్ముపాలెం, హౌసింగ్‌బోర్డు, కర్నూలురోడ్డు సెయింట్ జేవియర్స్ ప్రాంతాల్లో జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. దీనిలో స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఓఎంసీ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, రెవెన్యూ అధికారి మంజుల కుమారి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ కేవీ, మున్సిపల్ ఇంజినీర్, డి.సుందరరామిరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ బ్రహ్మయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

**చదువుతోనే మనిషికి మనుగడ**

**అల్లూరు (కొత్తపట్నం):** చదువుతోనే మనిషికి మనుగడ సాధించవచ్చని అల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నాగరత్నం అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి–మా ఊరు గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ మొక్కా మోహన్‌రావు అధ్యక్షత వహించారు. శుక్రవారం చదువుపై అవగాహన కల్పించారు. ఎన్ఆర్‌జీఎస్ అధికారిని కాత్యాని మాట్లాడుతూ ఎన్ఆర్‌జీఎస్ ద్వారా శ్మశానాల అభివృద్ధికి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. జన్మభూమి కమిటీ సభ్యుడు జి.సుబ్బారావు మాట్లాడుతూ గ్రామంలో 15 మందికి మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉందని, 67 ఏళ్లు ఉన్న వారికి పింఛన్ రావడం లేదని సభాముఖంగా తెలిపారు. కార్యక్రమానికి పీఆర్ ఏఈ శివరామకృష్ణ, ఏఓ ఎస్.సుచరిత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కాలేషా, విద్యుత్ ఏఈ సురేష్, పశువైద్యాధికారులు విజయకుమార్‌రెడ్డి, కిషోర్‌కుమార్, ఏపీఎం, కోటేశ్వరావు, ఏపీఓ థాస్, హోసింగ్ ఏఈ సూర్యభగవాన్, ప్రాథమిక ఆరోగ్య శాఖ డాక్టర్లు భానుమతి, పద్మజ, ఆయూష్ డాక్టర్ ప్రసన్నలక్ష్మి, హార్టీకల్చర్ ఎంపీఈఓ అనిల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మాగుంట శ్రీనివాసులరెడ్డి

**ప్రొటోకాల్ పాటించని అధికారులు**

గురువారం పాదర్తి, రంగాయపాలెం గ్రామంలో జరిగిన సమావేశానికి ఎంపీటీసీ సభ్యురాలు గంపాల సుబ్బరావమ్మ, అదేవిధంగా అల్లూరు ఎంపీటీసీ సభ్యురాలు మొలక బుజ్జిమ్మలను అధికారులు వేదికపై ఆహ్వానించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక రేషన్ కార్డులు, చంద్రన్న బీమా, స్కాలర్‌షిప్‌ల పంపిణీ చేసేటప్పుడు ఎంపీటీసీ సభ్యులను ఆహ్వానించకుండా వారిని పక్కన బెట్టి టీడీపీ నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేయడం ప్రజల్లో చర్చనీయాంశమైంది.

**విద్యారంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలి**

**ఒంగోలు కల్చరల్:** విద్యారంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దడంతో పాటూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తుందని సీఎస్ఆర్ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. జన్మభూమి–మన ఊరు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం విద్యారంగంపై ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కేవలం పుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా సమాజంలోని విషయాలు తెలుసుకోవాలన్నారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.వెంకట సుబ్బయ్య శాస్త్రి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు. అనంతరం విద్యార్థులకు జన్మభూమి– మా ఊరు కార్యక్రమ విశిష్టత అనే అంశంపై వ్యాస రచన, వక్తృత్వ పోటీలు, చెస్, ముగ్గుల పోటీలు నిర్వహించారు.

# ఇంటి నుంచే సమస్యల పరిష్కారం

**– ఓఎంసీ కమిషనర్ వెంకటకృష్ణ**

**ఒంగోలు అర్బన్:** నగరపాలక పరిధిలో పారిశుద్ధ్యం, డ్రైనేజీలు ఇతర సమస్యలను నగరవాసులు కార్యాలయానికి రాకుండా ఇంటి నుంచే పరిష్కారం చేసుకోవచ్చని నగరపాలక కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ అన్నారు. ఈ మేరకు స్థానిక నగరపాలక కార్యాలయంలో సార్డ్స్ (సంకల్ప వార్డు అభివృద్ధి, చైతన్య స్వచ్ఛ సొసైటీ) భాగస్వామ్యంతో పురసేవా యాప్‌పై సిబ్బంది, వార్డు కమిటీలు, స్వచ్ఛ కమిటీలు, స్మార్ట్ పార్టనర్స్, పలు స్వచ్ఛంద సంస్థలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ ఆండ్రాయిడ్ ఫోన్‌లో పురసేవా యాప్ ఇన్‌స్టాల్ చేసుకుంటే ఆ యాప్ ద్వారా నగరంలోని ఏ సమస్యనైనా వేగంగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదు అనంతరం సంబంధిత అధికారులు ఆ సమస్యని పరిష్కరిస్తామన్నారు. పరిష్కరించిన సమస్యను ఫోటోతో సహా ఫిర్యాదుదారుడికి చేరుతుందన్నారు. ఒకవేళ సమస్య పరిష్కారం కాకుంటే సమాచారం ఫిర్యాదు దారునికి అందితే తిరిగి అసత్యపు పరిష్కారంగా మరల ఫిర్యాదు చేసే అవకాశం యాప్‌లో ఉందన్నారు. నగరవాసులు అవగాహన పెంచుకుని ప్రతి ఒక్కరూ తమ ఆండ్రాయిడ్ ఫోన్లలో పురసేవా యాప్‌ని ఇన్‌స్టాల్ చేసుకుని స్వచ్ఛ ఒంగోలుకు సహకరించాలని కోరారు. యాప్‌ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లేందుకు సార్డ్స్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జేడీ గోపాలకృష్ణ, సొసైటీ సభ్యులు సునీల్ కుమార్ పాల్గొన్నారు.



పురసేవా యాప్‌పై మాట్లాడుతున్న ఓఎంసీ కమిషనర్ వెంకటకృష్ణ

## పేస్‌లో ముగిసిన ఫ్రైమ్ వీరా శిక్షణ



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఎస్ఆర్ క్యాడ్ ప్రతినిధి ఎస్.రవికుమార్

**ఒంగోలు:** స్థానిక పేస్ కాలేజీలో ఫ్రైమ్‌వీరా శిక్షణ శుక్రవారం ముగిసింది. గుంటూరుకు చెందిన ఎస్ఆర్ క్యాడ్ సెంటర్ ప్రతినిధి ఎస్.రవికుమార్ 20 రోజుల పాటు సివిల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టును సకాలంలో ఎలా పూర్తి చేయాలి, ప్లానింగ్ , మానిటరింగ్, కంట్రోలింగ్, ఎస్టిమేషన్ తదితర అంశాలపై విద్యార్థులు శిక్షణ పొందారు. ఈ సందర్భంగా పేస్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్‌లో ఫ్రైమ్‌వీరా సాఫ్ట్‌వేర్ శిక్షణ నేర్చుకోవాల్సిన అవసరం వివరించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసన్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి జి.గోపీనాయుడు పాల్గొన్నారు.

# చార్జీలు పెంచడం మాని సేవలు పెంచాలి

**ఒంగోలు:**

సంక్రాంతికి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చార్జీలు పెంచడం మాని సర్వీసులు పెంచి ప్రజా సేవే తమ కర్తవ్యం అన్న నినాదానికి కట్టుబడి పని చేయాలని వలెంటరీ ఎన్విరాన్‌మెంట్ ఆర్గనైజేషన్ చైర్మన్ జి.వీరభద్రాచారి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వివిధ ఉద్యోగాల నిమిత్తం, ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు వచ్చే ప్రయాణికులకు సంక్రాంతి కానుకగా చార్జీలను పెంచకుండా బస్సు సర్వీసులు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.

ప్రత్యేకం పేరుతో ఆర్టీసీ, రద్దీ పేరుతో ప్రైవేటు వాహనాల దోపిడీ చేసిలా ఉన్న గత సంప్రదాయానికి స్వస్తి పలకకుండా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో స్వాగత తోరణాలకు అర్థం ఉండదన్నారు. ప్రజలకు చంద్రన్న కానుక పేరుతో సరుకులు ఇచ్చి ఆదుకుంటున్నామన్నా ప్రభుత్వం ఆర్టీసీ చార్జీలను ఇష్టారీతిన పెంచడం ద్వారా పేదలు పండుగకు సైతం దూరం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## నీరు పెట్టుకుంటున్నారని ఘర్షణ

**– కేసు నమోదు**

**కొత్తపట్నం:** ఉప్పు కొఠారులో ఒకరి నీరు ఒకరు పెట్టుకుంటున్నారని ఇద్దరుపై పోలీసులు కేసు నమోదు చేసిన సంఘటన శుక్రవారం మోటుమాలలో జరిగింది. వివరాలలోకి వెళితే.. మండలంలోని మోటుమాల గ్రామానికి చెందిన పురిణి వెంకటేశ్వర్లరెడ్డి నీరును, ఆట్ల రాఘవరెడ్డి ఉప్పు కొఠారికి తెలియకుండా పెట్టుకుంటున్నారని తెలియడంతో ఇద్దరు ఘర్షణ పడ్డారు. తీవ్ర గాయాలు కావడంతో ఇరువురు ఒంగోలు రిమ్స్‌లో చేరారు. రిమ్స్ నుంచి వచ్చిన నివేదిక ప్రకారం స్థానిక ఎస్సై వి.ఆంజనేయులు ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# 'చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం'




**గంగనపల్లె వెంకటరమణ**
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా


## 4. వెన్నెల

### సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

♦ కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. *4 మార్కులు*

**సూచనలు:**

1. అన్వయక్రమాన్ని పాటిస్తూ, క్రియా పదంతో ముగించినందుకు 1 మార్కు.
2. అన్ని పదాలకు సరైన అర్థాలు రాసినందుకు (సంధి పదాలను విడదీసి రాయాలి) 3 మార్కులు.

**1. సురుచిర తారకా కుసుమ శోభి నభోంగణభూమిc గాలమ**
**న్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్**
**సరసముగా నటింపcగ నిశాసతి కెత్తిన క్రొత్తతోcపుc బెం**
**దెర యన నొప్పె సాంధ్య నవదీధితి పశ్చిమ దిక్తటంబునన్**

**ప్రతిపదార్థం:**

సురుచిర = చాలా అందమైన
తారకా = చుక్కలనే; కుసుమ = పూల చేత
శోభి = అలంకరించిన
నభః + అంగణ భూమిన్ = ఆకాశమనే రంగస్థలం (వేదిక)పై
కాలము + అన్ = కాలమనే
గరువపు = గొప్ప;
సూత్రధారి = సూత్రధారి (దర్శకుడు)
జతనంబున = ప్రయత్న పూర్వకంగా
దిక్పతి కోటి = దిక్పాలకుల సమూహం
ముందటన్ = ముందు (ఎదుట)
సరసముగా = చక్కగా (యుక్తంగా)
నటింపగ = నాట్యం చేయడానికి సిద్ధపడిన
నిశాసతికి = రాత్రి అనే స్త్రీకి
ఎత్తిన = నిలిపిన (పట్టిన)
క్రొత్త = కొత్తదైన; తోcపున్ = ఎర్రని
పెన్ + తెర = పెద్ద తెర; అనన్ = అన్నట్లుగా
పశ్చిమ దిక్ + తటంబునన్ = పడమటి తీరంలోని (పడమటి దిక్కున)
సాంధ్య = సంధ్యకు సంబంధించిన (సంధ్యాకాలపు)
నవ దీధితి = కొత్త వెలుగు
ఒప్పెన్ = ప్రకాశించింది

♦ **కింది పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావాలను రాయండి.** ***4 మార్కులు***

**సూచనలు:**

1. పాదభంగం లేకుండా పద్యాన్ని పూరించినందుకు (4 × ½ ) 2 మార్కులు.
2. సరైన భావం రాసినందుకు 2 మార్కులు మొత్తం.

**1.** 'దెసలను కొమ్మ లొయ్య ........................ సముత్సుకాకృతిన్' అనే పద్యాన్ని పూరించి, భావాన్ని రాయండి.

**పద్యం:**

**దెసలను కొమ్మ లొయ్య నతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం**
**బెసcగcగ నూcది నిక్కి రజనీశ్వరుc డున్నతలీలc బేర్చు నా**
**కస మను పేరి భూరుహము కాంత నిరంతర తారకా లస**
**త్కుసుమ చయంబు గోయుటకొకో యనc బ్రాcకె**
**సముత్సుకాకృతిన్**

**భావం:** దిక్కులనే కొమ్మలతో, ప్రకాశించే చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం. తన పొడవైన చేతులతో ఆ పూవులను అందుకునేందుకా అన్నట్లు చంద్రుడు మిక్కిలి ఉత్సాహంతో విజృంభించాడని ఎర్రన వర్ణించాడు.

### సామర్థ్యం : 2. వ్యక్తీకరణ (స్వీయ రచన)

♦ లఘు సమాధాన ప్రశ్నలు. *2 మార్కులు*

**1. వెన్నెల పాఠ్యాంశాన్ని రచించిన కవి గురించి రాయండి.**

**కవి:** ఎర్రా ప్రెగ్గడ (ఎర్రన) **కాలం:** 14వ శతాబ్దం
**రచనలు:** భారతంలో అరణ్య పర్వ శేషం, హరివంశం, నృసింహపురాణం,రామాయణం మొదలైనవి.
**బిరుదులు:** శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు
**శైలి:** ఎర్రన రచనలో వర్ణనలు అధికంగా ఉంటాయి. తరువాతి కాలంలోని కవుల వర్ణనకు ఎర్రన వర్ణనలే ప్రేరణనిచ్చాయి.
**ఇతర విషయాలు:** కవిత్రయంలో మూడవవాడు ఎర్రన. ఈయన గురువు శంకరస్వామి. తల్లిదండ్రులు పోతమాంబిక, సూరనార్యులు. ఎర్రన అద్దంకిని రాజధానిగా చేసుకొని పాలించిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థాన కవి.

**2. వెన్నెల పాఠ్యాంశ నేపథ్యాన్ని రాయండి.**

హిరణ్యకశిపుడు వనవిహారం చేసిన సందర్భంలో వసంత రుతువును, సాయం సమయాన్ని, చంద్రోదయాన్ని ఎర్రన వర్ణించాడు. రోజంతా తీవ్రమైన ఎండను ప్రసరింపజేసిన సూర్యుడు ఇంకా ఉష్ణ తాపాన్ని పెంచితే అసుర నాయకుడైన హిరణ్యకశిపుడు సహింపడేమో అన్నట్లు నెమ్మదిగా పక్కకు తొలగిపోయాడు. ఆ తర్వాత ప్రకృతిలో వచ్చిన మార్పులను వర్ణించడమే ఈ పాఠ్యాంశ నేపథ్యం.

**3. కావ్య ప్రక్రియను గురించి రాయండి.**

ఎర్రన రచించిన 'వెన్నెల' పాఠ్యాంశం కావ్య ప్రక్రియకు చెందింది. ప్రాచీన తెలుగు సాహిత్య ప్రక్రియల్లో కావ్య ప్రక్రియ ఒకటి. ఇందులో వర్ణనలు ఎక్కువగా ఉంటాయి. కావ్యాల్లో శృంగార, భక్తి, వీర రసాలకు, కథాకథనానికి ప్రాధాన్యం ఉంటుంది. నృసింహ పురాణం, హరివంశం మొదలైనవి ఎర్రన కావ్యాలు.

**4. వెన్నెలను వర్ణించడానికి కవి ఏయే అంశాలను ఎన్నుకున్నాడో తెల్పండి.**

కవిత్రయంలో మూడవ వాడు ఎర్రన. ఈయన తన నృసింహపురాణంలో వెన్నెలను ఎంతో రమణీయంగా వర్ణించాడు. వెన్నెల తెల్లగా ఉంటుంది. కాబట్టి ధవళ వర్ణాన్ని సూచించే పాలసముద్రం, ప్రకాశిస్తున్న చంద్ర బింబం, సరస్సులో విచ్చుకున్న కలువపూలు, చంద్ర కాంత శిలలు, అందమైన స్త్రీల చిరునవ్వుల కాంతి అనే అంశాలను ఎన్నుకొని కవి వెన్నెలను వర్ణించాడు.

**5. 'కాటుక గ్రుక్కినట్టి కరవటంబన జగదండఖండ మమరె' ఈ మాటలు కవి ఏ సందర్భంలో పేర్కొన్నాడో వివరించండి.**

సాయం సంధ్యా సమయంలో ఆకాశంలో దట్టంగా వ్యాపించిన చీకటిని వర్ణిస్తున్న సందర్భంలో కవి ఎర్రన పలికిన మాటలివి. అధికమైన చీకటి కారణంగా కంటికి ఏమీ కనిపించడం లేదు. ఇది ఎట్లా ఉందంటే దిక్కులు, ఆకాశం, భూమి ఒకదానిలో ఒకటి కలిసిపోయి, బాగా కాటుక నింపిన భరిణె (కరవటంబు) లాగా విశ్వమంతా నల్లగా ఉందని కవి పేర్కొన్నాడు. కవి ఊహ నిజంగా అద్భుతం.

♦ **మరికొన్ని మాదిరి ప్రశ్నలు**

6. పున్నమి నాటి చంద్రబింబాన్ని చూస్తే చంద్రుడిలో ఏమేమి ఉన్నట్లుగా మీరు అనుభూతి చెందుతారు?
7. పౌర్ణమి నాటి కలువలను చూస్తుంటే మీకు కలిగే ఆనందం ఎలా ఉంటుందో ఊహించి రాయండి.
8. వెన్నెలను చూసిన కలువలు ఎలా ప్రతిస్పందించాయో మీ పాఠం ఆధారంగా రాయండి.
9. చంద్రుడు తన వెన్నెలతో ప్రపంచానికి ఆహ్లాదాన్ని ఎలా కలిగించాడని ఎర్రన వర్ణించాడు?

♦ **మాదిరి వ్యాసరూప సమాధాన ప్రశ్నలు. 5 మార్కులు**

1. వెన్నెల పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)




2. వెన్నెల విస్తరించిన విధానాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)
3. రాత్రి అనే ఆలోచన రానీయక, చీకటి అనే పేరును విననీయక ఆనంద తరంగంలా విస్తరించిన వెన్నెల విజృంభణను మీ సొంతమాటల్లో రాయండి.

### సామర్థ్యం : 3. భాషాంశాలు (పద జాలం)

♦ **కింది పదాలను సొంతమాటల్లో ఉపయోగించి రాయండి.**

1. స్మిత కాంతి = చిరునవ్వుల వెలుగు
 ఇంటికి వచ్చిన అతిథులను స్మితకాంతితో పలకరించాలి.
2. దివి = ఆకాశం
 సూర్యచంద్రులు దివిలో ప్రయాణిస్తారు.
3. మిక్కుటం = ఎక్కువ
 పెద్దనోట్ల రద్దు కారణంగా పేద ప్రజలు మిక్కుటంగా బాధలు పడ్డారు.
4. రజనీకర బింబం = చంద్ర బింబం
 పౌర్ణమి నాటి రజనీకరబింబం ఎంతో ఆనందాన్నిస్తుంది.

#### నానార్థాలు

1. వెల్లి = ప్రవాహం, పరంపర, పాలవెల్లి
2. కుండలి = పాము, నెమలి, వరుణుడు
3. నిట్టవొడుచు = ఉప్పొంగు, విజృంభించు, రోమాంచితమగు

#### పర్యాయ పదాలు

1. చాడ్పు = విధం, భంగి, రీతి, తీరు
2. వెల్లి = ప్రవాహం, వెల్లువ
3. కైరవం = కలువ, కల్హారం, కుమదం, ఇందీవరం
4. కౌముది = వెన్నెల, చంద్రిక, జ్యోత్స్న
5. చంద్రుడు = ఇందుడు, శశాంకుడు, నిశాకరుడు
6. తమస్సు/తమం= చీకటి, ఆంధ్యం, అంధకారం, ఇరులు

#### ప్రకృతులు-వికృతులు

1. సంధ్య – సంజ; 2. దిశ – దెస
3. ధర్మము – దమ్మము 4. రాత్రి – రాతిరి
5. నిశ – నిసి 6. గౌరవము – గారవము
7. యత్నము–జతనము 8. చంద్రుడు–చందురుడు

#### వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి**

1. రజనీశ్వరుడు = రజని + ఈశ్వరుడు –సవర్ణదీర్ఘ సంధి
2. చంద్రికాంబోధి = చంద్రిక + అంబోధి –సవర్ణదీర్ఘ సంధి
3. సముత్సుకాకృతిన్ = సముత్సుక + ఆకృతిన్ –సవర్ణదీర్ఘ సంధి
4. దివసేంద్రుడు = దివస + ఇంద్రుడు –గుణ సంధి
5. కాంతోపలంబులు = కాంత + ఉపలంబులు –గుణ సంధి
6. తలమెక్కి = తలము + ఎక్కి –ఉత్వ సంధి
7. చంద్రుడుదయించె = చంద్రుడు + ఉదయించె –ఉత్వ సంధి
8. ఖండమమరె = ఖండము + అమరె –ఉత్వ సంధి
9. దీర్ఘముల్లైన = దీర్ఘములు + ఐన –ఉత్వ సంధి
10. ధీరంబైన = దీరంబు + ఐన –ఉత్వ సంధి
11. అత్యంత = అతి + అంత –యణాదేశ సంధి
12. వంటాముదము = వంట +ఆముదము –అత్వ సంధి
13. ఏమనిరి = ఏమి + అనిరి –ఇత్వ సంధి
14. అవ్విధంబున = ఆ + విధంబున –త్రిక సంధి
15. చనదొరు = చనదు + ఒరు –ఉత్వ సంధి

♦ **కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసాలను పేర్కొనండి.**

1. నలుదెసలు = నాలుగు సంఖ్య గల దెసలు –ద్విగు సమాసము
2. సూర్యచంద్రులు= సూర్యుడునూ, చంద్రుడునూ –ద్వంద్వ సమాసము

♦ **కింది పద్యపాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

అభినుతేందు చంద్రికాంబోధి యఖిలంబు నీట నిట్టలముగ నిట్టవొడిచె.
– ఇందులో రూపకాలంకారం ఉంది.
ఇక్కడ వెన్నెల (చంద్రిక) అనే సముద్రము (అంబుధి) నుంచి చంద్రుడు (అభినుత + ఇందు) నిండుగా (నిట్టలముగా) ఆవిర్భవించాడు (నిట్టవొడిచె) అని చెప్పడం జరిగింది. ఉపమేయమైన వెన్నెలకు ఉపమానమైన సముద్రానికి అభేదం చెప్పబడింది. కాబట్టి ఇది రూపకాలంకారం.

#### పద్యాలు – లక్షణాలు

♦ **తేటగీతి:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ప్రతిపాదంలో ఒక సూర్యగణం, రెండు ఇంద్ర గణాలు, మరలా రెండు సూర్య గణాలు వస్తాయి. (సూర్యుడొక్కరుండు, సురరాజులిద్దరు, దినకర ద్వయంబు తేటగీతి)
3. ప్రతిపాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది.
4. ప్రాస నియమం ఉండదు.

♦ **ఆటవెలది:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ఒకటి, మూడు పాదాల్లో వరసగా మూడు సూర్య గణాలు, రెండు ఇంద్ర గణాలు ఉంటాయి.
3. రెండు, నాలుగు పాదాల్లో ఐదు సూర్యగణాలే ఉంటాయి. (ఇన గణ త్రయంబు, ఇంద్ర ద్వయంబు హంస పంచకంబు ఆటవెలది)
4. ప్రతి పాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది. యతి లేని చోట ప్రాస యతి ఉంటుంది.
5. ప్రాస నియమం ఉండదు.

# ‘నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను’



మగ్గం వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.







## మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో ‘అక్షరాజ్య కూటమి’లోని దేశాలేవి?
   1) నార్వే, స్వీడన్, డెన్మార్క్
   2) ఇటలీ, జర్మనీ, జపాన్
   3) అమెరికా, చైనా, స్పెయిన్
   4) రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్
2. ‘కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా’ తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
   1) బీజింగ్ 2) నాన్‌కింగ్
   3) షాంఘై 4) పెకింగ్
3. ఇటలీ ఏకీకరణోద్యమంలో కీలక పాత్ర పోషించిన గారీబాల్డీ ఎక్కడ జన్మించాడు?
   1) నైస్ 2) టస్కనీ
   3) సార్డీనియా 4) వెనిస్
4. ముస్తాఫ కెమాల్ పాషాకు ఉన్న బిరుదు అయిన ‘కెమాల్’ అంటే?
   1) వేగు చుక్క 2) పరిపూర్ణుడు
   3) రక్షకుడు 4) విమోచకుడు
5. కింది వాటిలో సరైన జత ఏది?
   1) హిట్లర్ ఆత్మహత్య -1945
   2) ఐక్యరాజ్య సమితి సచివాలయం – న్యూయార్క్
   3) ఉదయించే సూర్యుడి భూమి – జపాన్
   4) పైవన్నీ సరైనవే
6. అడాల్ఫ్ హిట్లర్ ఎవరి తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడయ్యాడు?
   1) హిడెన్‌బర్గ్ 2) ముత్సుహిటో
   3) జోసెఫ్ గోబెల్స్ 4) నీషి
7. కింది వాటిలో నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?
   1) చైనా – బ్రిటన్
   2) జర్మనీ – ఆస్ట్రియా
   3) జపాన్ – అమెరికా
   4) ఫ్రాన్స్ – ఇటలీ
8. ‘చైనా జాతి పిత’ అని ఎవరిని పిలిచారు?
   1) సన్ యెట్ సేన్ 2) చౌ ఎన్ లై
   3) చూటే 4) మావో సే టుంగ్
9. రెండో విక్టర్ ఇమ్మాన్యుయేల్ ఏ ప్రాంత పాలకుడిగా కీర్తిగాంచి నిజాయితీపరుడైన రాజుగా ప్రసిద్ధి చెందాడు?
   1) సార్డీనియా 2) ఫ్లారెన్స్
   3) వెనిస్ 4) సెవాయ్
10. ‘నల్లచేయి’ అనే గుర్తు ఉన్న ‘నరోరా ఒబ్రానా సంస్థ’ ఏ దేశ విప్లవ సంస్థ?
    1) బోస్నియా 2) సెర్బియా
    3) ఆస్ట్రియా 4) మొరాకో
11. కౌంట్ కవూర్ స్థాపించిన పత్రిక ఏది?
    1) పీపుల్స్ అబ్జర్వర్
    2) ఇల్ రిసార్జిమెంటో
    3) ఇస్క్రా 4) అవంతి
12. ‘మతం లేని రాజ్యం దిక్సూచి లేని నౌక లాంటిది’ అని అన్నదెవరు?
    1) మెటర్నిక్ 2) ఆటోవాన్ బిస్మార్క్
    3) మొదటి విలియం
    4) నెపోలియన్ బోనాపార్టే
13. ఆస్ట్రియా యువరాజు ‘ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్’ను ఎక్కడ హత్య చేశారు?
    1) సరాజెవో 2) వార్సా
    3) బెర్న్ 4) జెనీవా
14. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బోనా పార్టే ‘కంకార్డేట్’ అనే మత ఒప్పందం ఎవరితో చేసుకున్నాడు?
    1) పోప్ 10వ లియో
    2) పోప్ 6వ అలెగ్జాండర్
    3) పోప్ 7వ ఫయిస్
    4) పోప్ 5వ ఫయిస్
15. వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొన్న ఇటలీ ప్రధాన మంత్రి ఎవరు?
    1) ఆర్లాండో 2) జార్జ్ క్లెమెన్సో
    3) లాయిడ్ జార్జ్ 4) ఉడ్రో విల్సన్
16. ‘యుద్ధం ప్రష్యన్‌ల జాతీయ పరిశ్రమ’ అని అన్నదెవరు?
    1) డాంటన్ 2) మిరాబూ
    3) రాబిస్పియర్ 4) లఫాయితే
17. కింది వాటిలో జోసెఫ్ మాజినీ స్థాపించిన సంస్థ?
    1) ఎర్ర చొక్కాల దళం
    2) నల్ల చొక్కాల దళం
    3) తుంగ్ మెంగ్ హుయి విప్లవ సంస్థ
    4) యంగ్ ఇటలీ సంస్థ
18. జపాన్‌లో ‘షింటో’ ప్రాచీన మతం. ‘షింటో’ అంటే?
    1) విప్లవ భూమి 2) పవిత్ర భూమి
    3) దేవతల మార్గం
    4) దైవ శాపగ్రస్థ దేశం
19. నెపోలియన్ బోనా పార్టే ఏ తేదీన జన్మించాడు?
    1) 1769 ఆగస్టు 15
    2) 1779 జనవరి 26
    3) 1789 మార్చి 19
    4) 1766 అక్టోబర్ 14
20. ‘ఆసియా ఆసియావాసులకే’ అనే నినాదం ఏ దేశానిది?
    1) జపాన్ 2) చైనా
    3) భారత్ 4) శ్రీలంక
21. నెపోలియన్ బోనాపార్టేకి సంబంధించి కింది వాటిలో సరైంది?
    1) 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా అధికారం చేపట్టాడు
    2) రెండో జస్టీయన్‌గా కీర్తి పొందాడు
    3) 1815లో వాటర్లూ యుద్ధం చేశాడు
    4) పైవన్నీ సరైనవే
22. వ్యాపార నిమిత్తం చైనాలో అడుగుపెట్టిన తొలి ఐరోపావాసులు ఎవరు?
    1) బ్రిటిషర్లు 2) ఫ్రెంచ్‌వారు
    3) పోర్చుగీస్‌వారు 4) డచ్చీవారు
23. నెపోలియన్ బోనాపార్టే ‘భూఖండ విధానం’ ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టాడు?
    1) ప్రష్యా 2) ఇంగ్లండ్
    3) రష్యా 3) ఆస్ట్రియా
24. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 21 డిమాండ్‌ల పత్రాన్ని జపాన్ ఏ దేశానికి పంపింది?
    1) ఇంగ్లండ్ 2) రష్యా
    3) ఫ్రాన్స్ 4) చైనా
25. టర్కీ.. నానాజాతి సమితిలో ఎప్పుడు సభ్యత్వం పొందింది?
    1) 1932 2) 1934
    3) 1936 4) 1938
26. ‘బ్లడ్ అండ్ ఐరన్’ పాలసీ సృష్టికర్త ఎవరు?
    1) జోసెఫ్ మాజినీ
    2) డాక్టర్ సన్‌యేట్‌సేన్
    3) ఆటోవాన్ బిస్మార్క్
    4) మూడో నెపోలియన్
27. ‘స్త్రీ సంపూర్ణ వ్యక్తిత్వానికి మాతృత్వం ఎలాంటిదో, సంపూర్ణ వికాసానికి యుద్ధం అలాంటిది’ అని అన్నదెవరు?
    1) లెనిన్ 2) స్టాలిన్
    3) అడాల్ఫ్ హిట్లర్
    4) బెనిటో ముస్సోలినీ
28. నానాజాతి సమితి సచివాలయం కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
    1) జెనీవా 2) న్యూయార్క్
    3) బెర్లిన్ 4) మాస్కో
29. అడాల్ఫ్ హిట్లర్ స్థాపించిన ‘రహస్య పోలీస్ దళం’ ఏది?
    1) రీచ్‌స్టాగ్ 2) థర్డ్ సెక్షన్
    3) గెస్టాపో 4) ఆగ్‌పూ
30. నానాజాతి సమితిని ఎప్పుడు స్థాపించారు?
    1) 1918 2) 1920
    3) 1922 4) 1924
31. ‘ప్రాచ్య విజ్ఞాన కోశం’ అని ఏ దేశాన్ని పిలుస్తారు?
    1) శ్రీలంక 2) జపాన్
    3) చైనా 4) బర్మా
32. కింది వాటిలో అడాల్ఫ్ హిట్లర్ రాసిన గ్రంథం ఏది?
    1) ఏప్రిల్ థీసిస్ 2) మీన్‌కాంప్
    3) ద స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్
    4) దాస్ కాపిటల్
33. బెనిటో ముస్సోలిని.. ఫాసిస్ట్ పార్టీని ఎక్కడ స్థాపించాడు?
    1) వెనిస్ 2) మిలాన్
    3) ఫ్లారెన్స్ 4) రోమ్
34. ‘కార్బోనరీ’ అంటే?
    1) సంగీత బృందం 2) గ్రామీణ రైతులు
    3) బొగ్గును కాల్చేవారు
    4) యుద్ధ ఖైదీలు
35. ‘టర్కీ టర్కులకే’ అనే నినాదం ఇచ్చిందెవరు?
    1) ఇస్మత్ ఇనోను
    2) ముస్తాఫ కెమాల్ పాషా
    3) అలీ ఫతేహి ఒక్యార్
    4) జెనిటో జౌరజ్
36. ఐరోపా ఖండంలో వియన్నా కాంగ్రెస్ సమావేశం ఎప్పుడు జరిగింది?
    1) 1815 2) 1817
    3) 1819 4) 1821
37. కింది వాటిలో సరైన జత ఏది?
    1) ఫ్యూరర్ – అడాల్ఫ్ హిట్లర్
    2) ఇల్‌డ్యూస్ – బెనిటో ముస్సోలిని
    3) అటాటర్క్ – ముస్తాఫా కెమాల్ పాషా
    4) పైవన్నీ సరైనవే
38. పెరల్ హార్బర్ సంఘటన ఏ తేదీన జరిగింది?
    1) 1941 డిసెంబర్ 7
    2) 1942 డిసెంబర్ 17
    3) 1943 ఆగస్టు 16
    4) 1944 మార్చి 19
39. ఫాసిస్ట్ పార్టీ చిహ్నాలు ఏవి?
    1) సూర్యుడు, నాగలి
    2) స్వస్తిక్, నక్షత్రం 3) పావురం, పులి
    4) పుల్లల మోపు, గొడ్డలి
40. ‘ఇటలీ జాతీయోద్యమానికి ఆత్మ’ అని ఎవరిని పేర్కొంటారు?
    1) మాజినీ 2) గారీబాల్డీ
    3) కౌంట్‌కవూర్ 4) విన్సెంట్ జియోబర్టీ
41. చైనాలో ‘బాక్సర్ తిరుగుబాటు’ ఎప్పుడు జరిగింది?
    1) 1900 2) 1902
    3) 1904 4) 1906
42. కింది వాటిలో సరైన జత ఏది?
    1) సమురాయ్ – సైన్యాధికార వర్గం (జపాన్)
    2) మంచూ – చైనాను పాలించిన చివరి రాజవంశం
    3) 20వ శతాబ్దపు కన్ఫ్యూషియస్ – సన్‌యెట్‌సేన్
    4) పైవన్నీ సరైనవే
43. అడాల్ఫ్ హిట్లర్ తన ఆర్థికమంత్రిగా ఎవరిని నియమించాడు?
    1) లియోపాల్డ్ 2) బెనెడెట్టి
    3) షాట్ 4) వాన్‌రూన్
44. ‘మెయిజీ’ అంటే?
    1) విజ్ఞతతో వ్యవహరించడం
    2) నియంతృత్వ పాలన
    3) పెద్ద భూస్వామ్య వర్గం
    4) దైవలోక చక్రవర్తి
45. చౌఎన్‌లై ప్రధానిగా ‘ప్రజా రిపబ్లిక్’ ఏ దేశంలో ఏర్పడింది?
    1) జపాన్ 2) చైనా
    3) ఆస్ట్రియా 4) ప్రష్యా
46. ఆటోవాన్ బిస్మార్క్ ప్రష్యా చాన్స్‌లర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టాడు?
    1) 1862 2) 1864
    3) 1866 4) 1868
47. ‘నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను’ అని అన్నదెవరు?
    1) మొదటి విలియం
    2) 16వ లూయి 3) ముత్సుహిటో
    4) నెపోలియన్ బోనాపార్టే
48. ఫ్రాంక్‌ఫర్ట్ సంధి(1871) ఏయే దేశాల మధ్య జరిగింది?
    1) ఫ్రాన్స్, ప్రష్యా 2) ప్రష్యా, డెన్మార్క్
    3) డెన్మార్క్, ఆస్ట్రియా
    4) ఫ్రాన్స్, ఆస్ట్రియా
49. ‘ఐరోపా జబ్బు మనిషి’ అని ఏ దేశానికి పేరు ఉంది?
    1) జర్మనీ 2) టర్కీ
    3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్
50. నెపోలియన్ బోనాపార్టే.. ప్రెస్‌బర్గ్ సంధి ఏ దేశంతో చేసుకున్నాడు?
    1) పోలాండ్ 2) డెన్మార్క్
    3) రష్యా 4) ఆస్ట్రియా
51. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం?
    1) 1914-1918 2) 1915-1918
    3) 1914-1917 4) 1914-1924
52. ‘బ్యాటిల్ ఆఫ్ నేషన్స్’ అని ఏ యుద్ధానికి పేరు?
    1) లీప్‌జిగ్ యుద్ధం 2) వాటర్లూ యుద్ధం
    3) జీనా యుద్ధం 4) ఆస్టర్లిట్జ్ యుద్ధం
53. ‘పొడెస్టాస్ అనే ప్రభుత్వ ఉద్యోగుల పాలనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏ దేశంలో పనిచేశాయి?
    1) జర్మనీ 2) ఇటలీ
    3) ఆస్ట్రియా 4) రష్యా
54. ముస్తాఫ కెమాల్ పాషా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏ ప్రాంతంలో బ్రిటన్ దాడిని తిప్పికొట్టాడు?
    1) కైరో 2) అంకారా
    3) గాల్లిపోలి 4) టోక్యో
55. నెపోలియన్ బోనా పార్టే.. స్పెయిన్ పాలకుడిగా నియమించిన అతని సోదరుడు ఎవరు?
    1) జెరోమ్ 2) టాలీరాండ్
    3) ఆర్థర్ వెల్లస్లీ 4) జోసెఫ్
56. రష్యాలో ట్రాట్స్కీ, ఆయన అనుచరులు శత్రు సైన్యాలను ఏమని పిలిచేవారు?
    1) తెల్ల సైన్యం 2) పచ్చ సైన్యం
    3) నీలి సైన్యం 4) ఎర్ర సైన్యం
57. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారత్‌లో ఏ స్వాతంత్ర్యోద్యమం కీర్తిగాంచింది?
    1) శాసనోల్లంఘనోద్యమం
    2) సహాయ నిరాకరణోద్యమం
    3) సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం
    4) క్విట్ ఇండియా ఉద్యమం
58. చైనాను పాలించిన మంచూ రాజవంశ ఆఖరి చక్రవర్తి ఎవరు?
    1) పూయీ 2) షియోవాంగ్టీ
    3) యువాన్ 4) ముత్సుహిటో
59. జపాన్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకుని, (1945) మిత్ర రాజ్యాల సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు?
    1) జార్జి వాషింగ్టన్ 2) ట్రూమన్
    3) జనరల్ మెకార్థర్
    4) ఐసన్ హోవర్

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 3 | 3) 1 | 4) 2 | 5) 4 |
| 6) 4 | 7) 1 | 8) 1 | 9) 1 | 10) 2 |
| 11) 2 | 12) 4 | 13) 1 | 14) 3 | 15) 1 |
| 16) 2 | 17) 4 | 18) 3 | 19) 1 | 20) 1 |
| 21) 4 | 22) 3 | 23) 2 | 24) 4 | 25) 1 |
| 26) 3 | 27) 4 | 28) 1 | 29) 3 | 30) 2 |
| 31) 3 | 32) 2 | 33) 2 | 34) 3 | 35) 2 |
| 36) 1 | 37) 4 | 38) 1 | 39) 4 | 40) 1 |
| 41) 1 | 42) 4 | 43) 3 | 44) 1 | 45) 2 |
| 46) 1 | 47) 4 | 48) 1 | 49) 2 | 50) 4 |
| 51) 1 | 52) 1 | 53) 2 | 54) 3 | 55) 4 |
| 56) 1 | 57) 4 | 58) 1 | 59) 3 | |





నాన్నా చెప్పవా

## బుల్లెట్ ప్రూఫ్ రహస్యం ఏమిటి?



బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ దూసుకుపోకుండా ఒక రకమైన ప్లాస్టిక్ నిరోధిస్తుంది. దానిని లామినేట్ అంటారు. మొదట గాజు, ఆ తరువాత ప్లాస్టిక్, మళ్ళీ గాజు ఇలా బుట్లెట్ ప్రూఫ్ అమరిక ఉంటుంది. ఇది మామూలు అద్దం కంటే మందంగా ఉంటుంది. ఇందులో మధ్యలో వాడే లామినేట్ ప్లాస్టిక్ పాలీ కార్బనేట్ పదార్థం. ఇది చాలా దృఢమైనదే కాక పారదర్శకంగానూ ఉంటుంది. కవచం వంటి ఈ బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ (తూటా) దూసుకు రాలేదు. మొదటి పొర అయిన గాజు లోంచి చొచ్చుకుపోయినా ఆ తర్వాత పొర అయిన పాలీ కార్బనేట్ లామినేట్ బుల్లెట్‌కు గల దూసుకుపోయే శక్తిని అడ్డుకుంటుంది. దీంతో బుల్లెట్ లోనికి చొచ్చుకు పోలేదు.

## గాలితో పని లేని జీవులున్నాయా?



ఉన్నాయనే అంటున్నారు పరిశోధకులు. మధ్యధరా సముద్ర గర్భంలో ఏ మాత్రమూ ప్రాణ వాయువు జాడ లేని ప్రాంతంలో కొత్త జీవరాశిని పరిశోధకులు కనుగొన్నట్టు సైన్సు డైలీ ప్రకటించింది. చుట్టూ విషపూరిత సల్ఫైడ్‌లు కలిగిన వాతావరణంలో సముద్రగర్భంలో ఉన్న ఆ జీవులను లోరిసీఫెరా వర్గంలో చేర్చారు. ఈ జీవుల్లో జీవక్రియలు బాగానే సాగుతున్నాయని, అంతే కాకుండా ఏ మాత్రమూ ప్రాణ వాయువు లేని ప్రాంతంలో పునరుత్పత్తి ప్రక్రియ కూడా ఈ జీవుల్లో సజావుగా సాగుతోందని గుర్తించారు. ప్రస్తుతం వీటిపై పరిశోధన కొనసాగుతోంది.


## రంగులు వేయండి








పైన ఉన్న వింత మనిషి కింద ఉన్న పండు దగ్గరికి రావాలి. దారి చూపండి.



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

పూరించండి

పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎదురుగా కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ప్రయత్నించి చూద్దాం!




పూరించండి – జవాబు
Vampire Bat

కింది పజిల్‌లో పక్కన ఉన్న బొమ్మల పేర్లు అడ్డం, నిలువులుగా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| toy | b | o | a | t | p | p |
| boat | x | y | b | c | e | o |
| star | f | s | e | m | a | t |
| potty | s | t | a | o | c | t |
| peach | y | a | c | s | h | y |
| beach | p | r | h | y | o | t |

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



# టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన

## రోటరీ క్లబ్, సాక్షి కార్యక్రమానికి హాజరైన 720 మంది విద్యార్థులు

**పర్చూరు:** స్థానిక భవనం అంజిరెడ్డి అండ్ తులాబందుల అర్జునయ్య జూనియర్ కళాశాల 36వ వార్షికోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్, సాక్షి దినపత్రిక సంయుక్తంగా శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించాయి. వివిధ పాఠశాలల నుంచి 720 మంది విద్యార్థుల రాకతో కోలాహల వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాహితీ కన్‌స్ట్రక్షన్‌కు చెందిన బి.లక్ష్మీనారాయణ హాజరు కాగా బాలంరెడ్డి శ్రీనివాసరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ప్రశ్నపత్రాన్ని రోటరీ క్లబ్ అధ్యక్షుడు పి. చంద్రశేఖరరావు విడుదల చేశారు. ప్రతి విద్యార్థికి పరీక్ష ప్యాడ్, పెన్ ఉచితంగా అందించారు.



వ్యక్తిత్వ వికాసం పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అంజిరెడ్డి


టాలెంటు టెస్టు రాస్తున్న విద్యార్థులు

### ప్రతిభ ఉంటే ఉద్యోగం

పరీక్ష అనంతరం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు రాసేందుకు తగిన సూచనలతో పాటు వ్యక్తిత్వ వికాసంపై నాగార్జున యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ వి. అంజిరెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా నేటి విద్యార్థులకు అనేక ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, అయితే విద్యార్థుల ప్రతిభ, సామర్థ్యాల ఆధారంగానే వాటిని పొందవచ్చన్నారు. నేటి విద్యార్థి విద్యాభ్యాసంలో ఉన్నప్పుడు శక్తియుక్తులను, ప్రతిభను ఉపయోగించుకోవాలని సూచించారు. తెలివితేటలు, వ్యక్తిత్వం గుణాలపై ఆధారపడతాయే తప్ప పుట్టుకతో ఏ వ్యక్తి ప్రతిభావంతుడు కాజాలడన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ భవనం శ్రీనివాసరెడ్డి, కళాశాల ప్రెసిడెంట్ కె. నరేంద్రకుమార్, వైస్ ప్రెసిడెంట్ పాబోలు ఉదయభాస్కర్, పాలకవర్గం సభ్యులు షేక్ బాషా, గడ్డిపాటి శ్రీనివాసరావు, రోటరీ కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు, కోశాధికారి పంబి సదానంద రెడ్డి, ప్రిన్సిపాల్ జి.రత్నకుమారి, ఓఎస్డీ ఎం. రామ్మోహనరావు, రిటైర్డు ప్రిన్సిపాల్ సి.హెచ్. జకర్యా, కె.రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### అన్ని విధాలుగా ఉపయోగం:



మా కళాశాలలో నిర్వహించిన టాలెంట్ టెస్టు పదో తరగతి విద్యార్థులకు అన్ని విధాలుగా ఉపయోగ పడుతుంది. విద్యార్థులకు అందజేసిన ప్రశ్నపత్రం ప్రతిభావంతులైన ఉపాధ్యాయులే తయారు చేస్తారు. మార్చిలో జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఈ టాలెంట్ టెస్ట్ సహకరిస్తుంది. విద్యార్థులకు ఈ పరీక్షలు తమపై నమ్మకాన్ని కలుగజేస్తాయి. ఇంకా బాగా కష్టపడి చదవుతారు. ఇది విద్యార్థులలో మానసిక ధైర్యాన్ని కలుగజేస్తాయి.

ఎం. రామ్మోహనరావు. వ్యవస్థాపక ప్రిన్సిపాల్, ఓఎస్డీ

### పరీక్షలంటే భయం పోతుంది



మా పాఠశాలలో ప్రతి రోజు స్లిప్ టెస్ట్‌లు పెడుతున్నారు. అవే కాక ఇలా పరీక్షలు రాయడం వల్ల పరీక్షలంటే భయం పోతోంది. పబ్లిక్ పరీక్షలను ఎటువంటి టెన్షన్ లేకుండా సులభంగా పరీక్షలు రాయగలుగుతాం.

బి.శ్రీకాంత్, పదో తరగతి

### టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం సంతోషం



గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థుల కోసం ఈ టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం చాలా సంతోషకరం. టాలెంట్ టెస్ట్‌తో పాటు వ్యక్తిత్వ వికాసం పై విద్యార్థులకు అవగాహన సదస్సులు పెట్టడం వల్ల ఉపయోగపడతాయి. ఇలాంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తే బాగుంటుంది.

ముప్పాళ్ల గ్రీష్మ: పదో తరగతి

### పబ్లిక్ పరీక్షలు సులువుగా రాయవచ్చు



టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనడం ద్వారా పబ్లిక్ పరీక్షలను ఎటువంటి భయం లేకుండా సులువుగా రాయవచ్చు. పదో వతరగతి విద్యార్థులు టాలెంట్ టెస్టులో పాల్గొనడం వల్ల వారికి ఒక అవగాహన వస్తుంది. పరీక్షల్లో పేపరు ఎలా ఉన్న ధైర్యంగా రాయవచ్చు.

కె. శుభ తేజస్విని: పదో తరగతి

## 9 నుంచి రావినూతలలో క్రికెట్ సంబరం



27వ అంతర్‌రాష్ట్ర క్రికెట్ పోటీల చిహ్నం

**మేదరమెట్ల:** రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 27వ అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీలు ఈనెల 9వ తేదీ నుంచి 16వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. రావినూతల క్రికెట్ స్టేడియంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు కారుసాల నాగేశ్వరరావు (బాబు) మాట్లాడుతూ సంక్రాంతి పండగను పురస్కరించుకొని గడచిన 27 సంవత్సరాల నుంచి ఎలాంటి ఆటంకాలు లేకుండా సంక్రాంతి కప్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీలు ట్వంటీ ట్వంటీ ఫార్మాట్‌లో నాకౌట్ పద్ధతిలో టర్ఫ్ పిచ్‌పై జరుగుతాయన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రలకు చెందిన 16 టీంలు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు చెప్పారు. క్రీడాకారులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలను అందచేస్తున్నట్లు తెలిపారు. రూ.75వేలు, రూ.50వేలు, రూ.25వేలు, రూ.10వేలు వరుస బహుమతులతో పాటు షీల్డులు అందచేయనున్నట్లు తెలిపారు. పుట్టా వీరాంజనేయులు, పిన్నక హనుమంతరావు, కారుసాల గురుబాబు, రామినేని శ్రీనివాసరావు, దామా శ్రీనివాసరావు, కె.ప్రతాప్, సీహెచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 8 నుంచి వీఆర్‌ఎస్‌లో ఫుట్‌బాల్ టోర్నమెంట్

**చీరాల టౌన్:** వీఆర్‌ఎస్ అండ్ వైఆర్‌ఎన్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనె 8నుంచి 10తేదీ వరకు జేఎన్‌టీయూ అంతర్ కళాశాలల పురుషుల ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ టి. ప్రసాద్‌గుప్తా శుక్రవారం తెలిపారు. ఈ పోటీలకు జేఎన్‌టీయూ పరిధిలోని అన్ని ఇంజినీరింగ్ కళాశాలల క్రీడాజట్లు పాల్గొంటున్నాయని, మూడు రోజుల పాటు జరిగే పోటీల అనంతరం 10 తేదీ బహుమతులు అందిస్తున్నామని తెలిపారు.

# లోటు బడ్జెట్‌లోనూ అభివృద్ధి

**–జన్మభూమి సభలో స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి సునీత**


సామూహిక సీమంతాలు చేస్తున్న మంత్రి సునీత, ఎమ్మెల్యే ఆమంచి

**చల్లారెడ్డిపాలెం (వేటపాలెం):** రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా అన్ని రంగాలను అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు నాయకత్వంలో శ్రమిస్తున్నామని స్త్రీశిశు సంక్షేమ శాఖామంత్రి, బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మంత్రి పరిటాల సునీత అన్నారు. మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీలోని జబ్బార్‌కాలనీలో జరిగిన జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో శుక్రవారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళలు వేసిన రంగవల్లులను, కోలాట ప్రదర్శన తిలకించారు. జాతీయ నాయకుల వేషధారణలో ఉన్న చిన్నారులను పలుకరించారు. వేదిక వద్ద ఏర్పాటు చేసిన పలు శాఖల ప్రదర్శనలను తిలకించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. గ్రామసభలో ఆమె మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఇతర జిల్లాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. మహిళా సంక్షేమం కోసం పసుపు కుంకుమ పథకం, వడ్డీలేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు, పెళ్లికానుక, చంద్రన్న బీమా, విదేశీ విద్య, ఆడపిల్లలకు సైకిళ్లు తదితర పథకాలున్నాయన్నారు. రైతులకు రూ.24 కోట్ల రుణమాఫీ చేశామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా హిజ్రాలకు పెన్షన్‌లు ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. కలెక్టర్ వినయ్‌చంద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జన్మభూమి విజయవంతంగా జరుగుతోందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారులకు ఈ నెల 11న జరిగే జన్మభూమిలో మెగా గ్రౌండింగ్ మేళా జరుగుతుందని తెలిపారు.


స్టాల్స్ చూస్తున్న మంత్రి సునీత

చీరాల ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ చల్లారెడ్డిపాలెంలో నూతనంగా ఏర్పడిన కాలనీలకు శ్మశానం కోసం స్థలాన్ని కేటాయించాలని మంత్రిని, కలెక్టర్‌ను కోరారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, వడ్డీరాయితీ, చంద్రన్న సంక్రాంతి కానుకలను మంత్రి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుపాకుల నాగమ్మ, డీఆర్‌డీఏ మురళి, ఎంపీపీ బండ్ల తిరుమలాదేవి, ఎంపీడీఓ కె.నేతాజీ, తహసీల్దారు కె.లింగమహేశ్వరరావు, సీడీపీఓ టి.ఝాన్సీ, చీరాల మున్సిపల్ చైర్మన్ ఎం. రమేష్‌బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తైక్వాండో పోటీల్లో బంగారు పతకాలు

**కందుకూరు అర్బన్:** కేరళ రాష్ట్రంలోని పెయ్యానూరు పట్టణంలో 2017 డిసెంబర్ 27, 28, 29 తేదీల్లో జరిగిన 32వ జాతీయ స్థాయి తైక్వాండో (ఐటీఎఫ్) పోటీల్లో కందుకూరు క్రీడాకారులు బంగారు పతకాలు సాధించినట్లు కోచ్ ఎండీ హఫీజ్ శుక్రవారం తెలిపారు. కందుకూరుకు చెందిన ఎండీ రమీజ్, బి. విజయ్‌కుమార్, డీవీఎం సంజయ్ ఆదిత్య, డి. హరిణిలు ఓవరల్ చాంపియన్ షిప్ కైవసం చేసుకొని బంగారు పతకాలు సాధించినట్లు తెలియజేశారు. అలాగే బి. కార్తీక్ శివకుమార్, ఎస్‌డీ అబ్దుల్ రహిమాన్, డి. భవ్యతేజ, ఎస్. హేమంత్‌రెడ్డి రజిత పతకాలు, ఎస్.కె. అఫ్రోజ్, ఎస్.కె. నమిఉల్లా కాంస్య పతకాలను కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ఓవీ రోడ్డులోని ఆర్‌అండ్‌బీ గృహంలో ఎమ్మెల్యే పోతుల రామారావు శుక్రవారం అభినందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ యు. శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి, పి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


తైక్వాండో క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే

ప్రజా సంకల్ప యాత్ర



## మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండాడంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్

## మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



**సాక్షి, చిత్తూరు :** ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

**జగన్:** ఈ వరి ధాన్యం ఏ రకం?
**రైతు:** సోనామసూరి సార్
**జగన్:** ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?
**రైతు:** రూ.30 వేల వరకు అవుతుందన్నా..
**జగన్:** ఎంత దిగుబడి వస్తుంది?
**రైతు:** 25 బస్తాల వరకు..
**జగన్:** ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?
**రైతు:** ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.
**జగన్:** బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?
రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది
**జగన్:** పాలలో అయినా మిగులుతోందా?
రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..
**జగన్:** పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?
రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.



కదిలిన జగన్ సైన్యం



గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి



ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..



చెల్లెమ్మ అభివాదం..



జగనన్న అభిమానం..



రాజన్న బిడ్డను చూడాలని..



**జనకెరటం :** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

# జన ఉత్సాహం

**గుండె నిండా సంకల్పం..**
**లక్ష్య సాధనపై పట్టుదల..**
**ప్రజలతో మమేకమవ్వాలనే బలమైన కాంక్ష..**
**ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..**
**వెంట అనుసరిస్తున్న వేలాది జనం..**

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మొండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్థానం.. రాజన్న వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబరపడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

### రైతు బిడ్డగా..



తలపాగా ఇలా చుట్టాలి..



అధైర్యపడొద్దు అండగా ఉంటా..

### అభిమానం తోడుగా..



తాత కష్టం వింటున్న మనుమడు



**నవరత్నాలు తెస్తా :** అక్కాచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత



**నేనున్నానని :** దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

Praja Sankalpa Yaatra

### అనురాగ హారతి



గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

### ఆత్మీయ సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

### చిరు కానుక



యాదవ సంఘం నాయకుల కానుక

### విన్నపాలు



కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

### మనువడి ఆప్యాయత



గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

### దివ్యమైన భరోసా



సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..